TIMES OF VARTHA (06-05-24)_times of varha main (13-2).qxd 5/6/2024 5:08 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక


తెలంగాణ | సోమవారం, 06- మే - 2024 | సంపుటి : 16 | సంచిక : 296 | పేజీలు 08 | వెల : 6/-


## తెలంగాణ పథకాలు
# దేశవ్యాప్తంగా అమలు

- రాజ్యాంగాన్ని మార్చే కుట్ర
- రిజర్వేషన్లు తొలగించేందుకు బీజేపీ ప్రయత్నం
- ప్రతి మహిళా ఖాతాలో ఏటా రూ.లక్ష జమ : నిర్మల్, గద్వాల జనజాతర సభల్లో.. ఏఐసీసీ నాయకులు రాహుల్‌గాంధీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దేశంలో బడుగు, బలహీన వర్గాలకు హక్కులు కల్పిస్తున్న రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర జరుగుతోందని, ఇదే జరిగితే రిజర్వేషన్లు తొలగిపోతాయని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. వెనుకబడిన తరగతులు, దళితులు, గిరిజనులు, మైనార్టీల హక్కులను బీజేపీ లాక్కొనే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశంలో రాజ్యాంగ విధ్వంసానికి, ప్రజల హక్కుల పరిరక్షణకూ మధ్య యుద్ధం జరుగుతోందని చెప్పారు. కొద్ది మంది ధనికులకు లాభం చేసేందుకే మోడీ పనిచేస్తున్నారని,



22 కార్పొరేట్ కుటుంబాలకు రూ.16లక్షల కోట్ల రుణాలు మాఫీ చేశారని, అదే తాము రైతులకు రుణమాఫీ చేస్తామంటే రైతులను సోమరిపోతులను చేస్తున్నారని మమ్మల్ని గోడీ మీడియా ప్రశ్నిస్తోందని తెలిపారు. ఆదివారం

మిగతా 8లో..

## కాంగ్రెస్‌పార్టీకు
# ఓవైసీ మజిలీస్ భయం

- అందుకే అయోధ్య రామ మందిరం ప్రాణ ప్రతిష్టకు రాలేదు
- పాకిస్తానీయుల ఇళ్లలోకి చొరబడి ఆటంకవాదాన్ని మోడీ అంతమొందించారు
- జీఎస్టీ మాదిరిగా రాష్ట్రంలో ఆర్ ఆర్ (రేవంత్, రాహుల్) టాక్స్
- కేంద్రంలో మోడీ పై, ఇందూరులో అరవింద్ పై పావలా అవినీతి లేదు
- ఎంపీగా అరవింద్ గెలుపు కోసం కంకణ బద్దులు కావాలి
- నిజామాబాద్ బిజెపి విశాల జనసభలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



గత 70 సంవత్సరాలుగా దేశంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రామ మందిరం నిర్మాణం విషయంలో మొండి వైఖరి వ్యవహరించిందని, సుదీర్ఘకాలంగా వాయిదా వేస్తూ నిర్లక్ష్యం చేసిందని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఆరోపించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిజామాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విశాల జనసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయన నిజామాబాద్ జిల్లాలోని వివిధ పుణ్యక్షేత్రాల దేవుళ్లకు దండం పెడుతూ ఆయన ప్రసంగాన్ని ప్రారంభించారు. యావత్ భారతదేశం

మిగతా 8లో..

## లక్నోపై 98 పరుగుల తేడాతో కోల్‌కత గెలుపు

### కోల్‌కత 235/6, లక్నో 137/10



**లక్నో :** కోల్‌కత నైట్‌రైడర్స్ ఐపీఎల్ 17వ సీజన్ ప్లే ఆఫ్స్ బెర్త్‌కు చేరువైంది. ఆదివారం లక్నోలో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్‌జెయింట్స్‌పై 98 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. బ్యాట్‌తో, బంతితో తిరుగులేని ప్రదర్శన చేసిన కోల్‌కత నైట్‌రైడర్స్ సీజన్లో ఎనిమిదో విజయం నమోదు చేసింది. 236 పరుగుల రికార్డు ఛేదనలో లక్నో 16.1 ఓవర్లలో 137 పరుగులకే కుప్పకూలింది. మార్కస్ స్టోయినిస్ (36), కెఎల్ రాహుల్ (25) మినహా లక్నో బ్యాటర్లు అందరూ తేలిపోయారు. తొలుత బ్యాటింగ్ చేసిన కోల్‌కత నైట్‌రైడర్స్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 235 పరుగులు చేసింది. పించ్ హిట్టర్ సునీల్ నరైన్ (81, 39 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్సలు) ధనాధన్ అర్థ సెంచరీతో దంచికొట్టాడు. 27 బంతుల్లోనే అర్థ సెంచరీ బాదిన సునీల్ నరైన్..నైట్‌రైడర్స్‌కు మరోసారి భారీ స్కోరు అందించాడు. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (32, 14 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్)తో కలిసి అదిరే ఆరంభం అందించిన సునీల్ నరైన్.. యువ బ్యాటర్ రఘువంశీ (32, 26 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్)తో కలిసి సైతం కీలక భాగస్వామ్యం నమోదు చేశాడు. అంద్రీ రసెల్ (12), రింకూ సింగ్ (16) నిరాశపరిచినా.. శ్రేయస్ అయ్యర్ (23), రమన్‌దీప్ సింగ్ (25 నాటౌట్) మెరవటంతో కోల్‌కత 235 పరుగులు చేసింది. లక్నో పేసర్ నవీన్ ఉల్ హక్ (3/49) ఆకట్టుకున్నాడు.



# గోదావరి నీళ్లు తరలించుకుపోయేందుకు మోడీ కుట్ర

- మోడీ పనితనం బాగుంటే.. రూపాయి విలువ ఎందుకు పడిపోయింది
- తెలంగాణ హక్కులపై పోరాడాలంటే పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఎంపీలుండాలి : కేసీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"ఎప్పుడు గలగల పారే వరద కాలువకు ఏమైందో ఆలోచించాలి.. నీళ్లు లేక పొలాలు ఎందుకు ఎండిపోయినాయో రైతులు గుర్తించాలి.. కరువు తెచ్చిన కాంగ్రెస్‌కు ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధిచెప్పాలి" అని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆది వారం రాత్రి నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు.ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు అని చెప్పి ఓటు వేయించుకుని ప్రజలను ఆగం చేశారని విమర్శించారు.ఆరు గ్యారంటీలను ఒక్కటైనా అమలు చేశారా ప్రశ్నించారు. మహిళలకు రూ.2500 ఇస్తున్నామని నిర్మల్ సభలో రాహుల్ గాంధీ చెబుతున్నారని, రాష్ట్రంలో ఏ మహిళకైన పడ్డాయా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏ ఊరికి పోయినా అక్కడి దేవుళ్లపై ఒట్టువేసి ఆగస్టు 15 తరువాత రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెబుతూ.. మరోసారి రైతులను మోసే చేసే కుట్ర చేస్తున్నారని అన్నారు. రైతుబంధు నాటువేసి పంట కోసినాక రైతు బంధు వేస్తామని సీఎం అంటున్నారని, తానేమో పెట్టుబడి సాయం కింద రైతుబంధు అందజేస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి వరికోసినాక రైతుబంధు అందజేస్తానని అంటున్నాడని, ఇది తలాతోక లేని మాటని ఆరోపించారు. 5 ఎకరాల భూమి ఉంటేనే రైతుబంధు ఇస్తామని చెబుతున్నారని, మిగతా రైతులు ఎక్కడ పోవాలని ప్రశ్నించారు. వానాకాలం వడ్లు పోయి యాసంగి వడ్లు అమ్ముకునే టైమ్ వచ్చిందని, క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇంకెప్పుడు ఇస్తారని నిలదీశారు. తొమ్మిదేండ్లలో నిరంతరాయంగా కరెంట్, మంచినీరు సరఫరా చేశామని, కానీ ఈ నాలుగు నెలల్లో కరెంట్, నీళ్లు ఎక్కడికి పోయాయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్రంలోని మోడీ.. రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. మోడీ బలవంతుడయితే రూపాయి విలువ ఎందుకు పడిపోయిందని ప్రశ్నించారు. దేశంలోని దళితులు, మైనార్టీలు, గిరిజనులు, మహిళలకు మోడీ ప్రభుత్వం వల్ల లాభం జరిగిందా అని ప్రశ్నించారు. నరేంద్ర మోడీ గోదావరి నీళ్లను తమిళనాడు, కర్నాటకకు తీసుకుపోతానని అనేక సందర్భాల్లో బహిరంగంగానే చెబుతున్నా.. సీఎం మాత్రం స్పందించడం లేదని ఆరోపించారు.



తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఇదే ప్రపోజల్ వచ్చిందని, తెలంగాణ వాటా తేల్చిన తర్వాతే మాట్లాడుతామని, అప్పటి వరకు ఏం పీక్కుంటావో పీక్కో అని అన్నానని తెలిపారు.

# మెజారిటీ స్థానాలు బిజెపికే

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ రా ష్ట్రంలో బిజెపి గతంలో కన్నా ఎంతో బలపడింద ని, పా ర్టీకి సానుకూల వాతావరణం ఏర్పడిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో ని బషీర్‌బాగ్‌లో ఉన్న దేశోద్ధారక భవన్‌లో టియుడబ్లుజె ఆధ్వర్యంలో ఆదివారం ఏ ర్పాటు చేసిన 'మీ ట్ ది ప్రెస్'లో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో బిజెపికి ఇప్పుడు ఉన్న ఆదరణ ఎప్పుడూ చూడలేదని అన్నారు. రాష్ట్రం లో మెజార్టీ స్థానాలను బిజెపి గెలుచుకుంటుంద ని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 2014కి ముం దు హైదరాబాద్‌లో బాంబు పేలుళ్లు, ఉగ్రవాద కార్యకలాపాలు ఉండేవని, కేంద్రంలో మోడీ ప్ర భుత్వం రాగానే అణచివేశారన్నారు. ఎక్కడ పేలు ళ్లు జరిగినా మూలాలు ఇక్కడే ఉండేవని, ఇప్పు డు ఆ పరిస్థితి లేదన్నారు. భారత్ ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింద న్నారు. మోడీ సారథ్యంలో భారత్ ప్రపంచంలో నే తిరుగులేని శక్తిగా ఎదుగుతోందని పేర్కొన్నా రు.ప్రపంచంలోనే అత్యధిక యువత ఉన్న దేశం భారత్ అని గుర్తు చేశారు. దేశంలో ఎన్నో అద్భుతమైన సంస్కరణలకు కేంద్రంలోని ఎన్డీయే ప్రభు త్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. ట్రిపుల్ తలాక్ చట్టాన్ని ముస్లిం సమాజం మొత్తం ఆమోదించిందన్నారు. ప్రజలు బీజేపీని మరోసారి



ఆశీర్వదించబోతున్నారని, రాష్ట్రంలో మెజారిటీ స్థానాలు తమవేనని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అయితే కాంగ్రెస్ చేస్తున్న అసత్య ప్రచారాన్ని ప్రజలెవరూ పట్టించుకోవట్లేదని అన్నారు. రాష్ట్రంలో అన్ని పార్టీల కంటే అత్యధిక స్థానాలు బీజేపీ సాధిస్తుందని జోస్యం పలికారు. కాంగ్రెస్ హయాంలో అనేక అవినీతి కుంభకోణాలు జరిగాయని ఆరోపించారు. అవినీతి ఆరోపణ లేకుండా తొమ్మిదిన్నరేళ్లు బీజేపీ పరిపాలించిందని స్పష్టం చేశారు. అవినీతి రహిత ప్రభుత్వం రావాలని ప్రజలంతా 2014లో మోదీకి ఓటేశారని, ఇప్పుడు కూడా మరోసారి ఆశీర్వదించబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ప్రధానిగా మోడీ బాధ్యతలు చేపట్టే సమయానికి దేశంలో అనేక

మిగతా 8లో..

# కెసిఆర్ సభను జయప్రదం చేయాలి

- రాష్ట్ర ఏ విధంగా నష్టపోతుంది అనే విధానాలపై వివరించేందుకు కేసిఆర్ రాక
- నేడు ఛలో నిజామాబాద్ కేసీఆర్ భారీ ర్యాలీ రోడ్ షో
- మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల నివాసంలో నేడు రాత్రి కెసిఆర్ బస
- మరుసటి రోజు ఉదయం నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో సమావేశం
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



3లో..

TIMES OF VARTHA (06-05-24)_times of varha main (13-2).qxd 5/6/2024 5:08 AM Page 2



## పొరపాట్లకు తావులేకుండా ఈవీఎంల కమిషనింగ్



### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
### ఆర్మూర్, బాల్కొండ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల సందర్శన
### పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణ తీరు పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ఎన్నికలలో పోలింగ్ నిర్వహణ కోసం చేపడుతున్న ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. నిజామాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఆర్మూర్, బాల్కొండ శాసనసభా నియోజకవర్గాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను కలెక్టర్ ఆదివారం సందర్శించారు. ఆర్మూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, భీంగల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో నిర్వహిస్తున్న కమిషనింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. బ్యాలెట్ యూనిట్లు, వివి.ప్యాట్లలో బ్యాలెట్ పేపరు, అభ్యర్థులకు కేటాయించబడిన ఎన్నికల గుర్తులను సక్రమంగా అమర్చాలని, ఏమాత్రం ఏమరుపాటును ప్రదర్శించరాదని హితవు పలికారు. గందరగోళానికి తావులేకుండా పోలింగ్ కేంద్రాల వారీగా కమిషనింగ్ జరిపించాలని సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. కాగా, ఆర్మూర్, భీంగల్ పట్టణాలలో పోస్టల్ బ్యాలెట్ కోసం ఎంపీడీఓ కార్యాలయాలు, విశ్రాంత ఉద్యోగుల భవన్ లో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలను సైతం కలెక్టర్ సందర్శించారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ వివరాలతో కూడిన రిజిస్టర్లను పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు వస్తున్న వారికి హెల్ప్ డెస్క్ ద్వారా సహకారం అందించాలని, ఓటరు డిక్లరేషన్ ఫారంను, ఓటరు జాబితాలో క్రమ సంఖ్య, పార్ట్ నెంబరు సరి చూసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, సంబంధిత అధికారులు ఉన్నారు.

## దేశంలో పౌర హక్కులు అత్యంత ప్రమాదంలో ఉన్నాయి

### పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



దేశంలో పౌర హక్కులు అత్యంత ప్రమాదకరంలో ఉన్నాయని పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ అన్నారు. పౌర హక్కుల సంఘం (సీఎల్సీ) ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ముప్వా నాగేశ్వరరావు సంస్మరణ సభ ప్రెస్ క్లబ్ లో జరిగింది. సీఎల్సీ ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సంస్మరణ సభకు జిల్లా ఉపాధ్యక్షుడు కొంగర శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్యవక్తగా హాజరైన పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ... జిల్లా పౌర హక్కుల ఉద్యమంలో కామ్రేడ్ ముప్వా నాగేశ్వరరావు క్రియాశీలకంగా పనిచేశారన్నారు. పోలీసు, రాజ్య నిర్బంధం, సవాళ్లతో కూడిన జిల్లా అధ్యక్ష బాధ్యతల్లో సుదీర్ఘకాలం పనిచేయడం గొప్ప విషయమన్నారు. ముప్వా నాగేశ్వరరావు మరణం పౌర హక్కుల ఉద్యమానికి తీరని లోటన్నారు. దేశంలో గత పదేళ్ళగా పౌరహక్కులు మరింత ప్రమాదంలో పడ్డాయన్నారు. దళితులు, మైనార్టీలు, గిరిజనులు, ఆదివాసీలు తీవ్రమైన వివక్షను, నిర్బంధాన్ని ఎదుర్కొంటున్నారన్నారు. మావోయిస్టుల ఏరివేత పేరుతో కేంద్ర పారామిలిటరీ బలగాలు అమాయక ఆదివాసీలను కాల్చి చంపుతున్నాయన్నారు. చత్తీస్ గడ్ దండకారణ్యంలో గల లక్షల కోట్ల రూపాయల ఖనిజ సంపదపై కన్నేసిన మోడీ ప్రభుత్వం, ఆదివాసీలపై కక్ష కట్టిందన్నారు. ఆదివాసీలను చంపి, లేదా వారిని అడవుల నుండి తరిమేసి, ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే కుట్రలు చేస్తుందన్నారు. గత కొద్ది రోజులుగా జరుగుతున్న ఎన్కౌంటర్లన్ని అందులో భాగమేనన్నారు. ఫాసిస్టు, నియంతృత్వ మోడీ ప్రభుత్వ చర్యలను ఖండించాలని పిలుపునిచ్చారు. ఆదివాసీలు తమ కోసం కాకుండా, దేశ ఖనిజ సంపదను కాపాడుకోవడం కోసం పోరాడుతున్నార న్నారు. వారిపై జరుగుతున్న రాజ్య హింసను ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు ఖండించాలన్నారు. ప్రజల, పౌర హక్కుల కోసం, దోపిడీ రహిత సమాజ నిర్మాణం కోసం రాజీ లేకుండా పోరాడడమే కామ్రేడ్ ముప్వా నాగేశ్వరరావుకు ఇచ్చే నిజమైన నివాళి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు వి.సంఘం, ఆల్గోట్ రవీందర్, ముప్వా సురేష్ సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుదు శాంతన్, విశ్రాంత ఉద్యోగుల సంఘం బాధ్యులు కే. రామ్మోహన్ రావు, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బి. భాస్కర్ ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, ఏఐపీకేఎమ్మెస్ జిల్లా అధ్యక్షుడు సాయగౌడ్, పీఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సంధ్యారాణి, అరుణోదయ నాయకులు కే. గంగాధర్ తదిత రులు మాట్లాడారు. పౌర హక్కుల సంఘం నాయకులు కే. బీక్ సింగ్, జలంధర్, శంకర్, ప్రవీణ్, వివిధ ప్రజా సంఘాల నాయకులు సల్ల సత్యనారాయణ, చంద్రశేఖర్, వెంకన్న, సిర్ప లింగం, కల్పన, గంగారం, కే. గణేష్, విటల్, రమేష్, కిషన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం..

### సంవత్సరంలోపు చక్కెర కర్మాగారాన్ని తెరిపిస్తాం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మాజీ మంత్రి,బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఆదివారం బోధన్ మండలం బెల్లాల్, అమ్దాపూర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ బీజేపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పిన మాటలు విని మోసపోవద్దని చేతి గుర్తుకు ఓటేసి ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలించాలని కోరారు.గ్రామంలోని కొంతమంది బిఆర్ఎస్ నాయకులు బీజేపి లో చేరడం విడ్డూరంగా ఉందన్నారు.గ్రామంలో రైతుల కొరకు మొరం రోడ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గంగపుత్రులకోసం చేపలు అమ్ముకోవడానికి షెడ్ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేస్తామన్నారు.కటాఫ్ తేది లేకుండా బీడీ కార్మికులకు ఫించన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.బీజేపి పార్టీ కుల, మతాల్లో చిచ్చు పెట్టీ యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని మండి పడ్డారు. గతంలో మోడీ ఇచ్చిన వాగ్దానాలు ప్రతి సంవత్సరం యువతకోసం 2 కోట్ల ఉద్యోగాలు,ఉపాధి హామీ కూలీలకు నెలకు 15 వేల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేస్తానన్న హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఒకపక్క డీజిల్, పెట్రోల్, నిత్యావసర సరుకుల ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని పేర్కొన్నారు.సంవత్సరం లోపు బోధన్ చక్కెర కర్మాగారాన్ని ప్రారంబించి కార్మిక,కర్షకుల కష్టాలను కడతేరుస్తామని హామీ ఇచ్చారు. పోరెడ్డి గంగాధర్ నాయకత్వంలో గ్రామ బిఆర్ఎస్ నాయకులకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గంగా శంకర్, బోధన్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, అందాపూర్ మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి గంగాధర్,డిసిసి ప్రధాన కార్యదర్శి బొర్ర పల్లన్న,సొసైటీ డైరెక్టర్ జయ రాజు,మైనార్టీ సెల్ నాయకులు రఫీ,బెల్లాల్ సతీష్, సంజీవ్,కంటిగౌడ్,అశోక్ రెడ్డి, బల్లెపు నర్సయ్య, ఖాదర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## కారల్ మార్క్స్ కు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా విప్లవనివాళి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కారల్ మార్క్స్ జయంతి సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ ఆవరణలో విప్లవ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఎం. వెంకన్న మాట్లాడుతూ కామ్రేడ్ కారల్ మార్క్స్ 1818 మే 5న జర్మనీలో జన్మించాడన్నారు. బెర్లిన్ యూనివర్సిటీ నుంచి 1841లో డాక్టరేట్ సాధించిన మార్క్స్ అనతికాలంలోనే ప్రపంచం గర్వించదగ్గ మహామేధావిగా ఎదిగాడన్నారు. మార్క్స్ విస్తృతమైన పరిశోధనలు, కమ్యూనిస్టు మేనిఫెస్టో, పెట్టుబడి రచనలు చరిత్ర గతిని మార్చి, నూతన చరిత్రను నిర్మించాయన్నారు. మానవాళి ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం మార్క్సిజమేనని దారి చూపుతుందని తెలియజేశారు. అసమానతల అంతం కోసం చివరిదాకా సాగడం, సమ సమాజాన్ని నిర్మించడమే కారల్ మార్క్స్ కు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నరేందర్, డివిజన్ సహాయ కార్యదర్శి సాయ గౌడ్, నగర కార్యదర్శి ఎం. సుధాకర్, జిల్లా నాయకులు కే. గంగాధర్, మల్లేష్, డిటిఎఫ్ రాష్ట్ర నాయకులు విజయరామరాజు, పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి, పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. గణేష్, పార్టీ డివిజన్ నాయకులు బి. మురళి, కల్పన, మోహన్, విఠల్, ప్రజా సంఘాల నాయకులు సాయిబాబా, జలంధర్, భాస్కరస్వామి, లలిత, అమూల్య, గంగాధర్, గోపి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## కల్దుర్కిలో అఖండ హరినామ సప్తాహ

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలోని శ్రీరామ హనుమన్ మందిరం ప్రాంగణంలో అఖండ హరినామ సప్తహ కార్యక్రమం ఎనిమిది రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్దలతో చేపట్టారు. ఆదివారం చివరి రోజు సప్తహ కార్యక్రమంలో సంజయ్ మహారాజ్ విచ్చేసి కీర్తన చెప్పారు. ప్రతి ఒక్కరు దైవ నామ స్మరణ చేస్తూ దేశాన్ని, ధర్మాన్ని కాపాడాలని సూచించారు. ఈ సందర్బంగా విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ బంటు గంగాధర్, ఎంపిటిసి లక్ష్మి రాజన్న, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ప్రకాష్ పటేల్, గ్రామ పెద్దలు మహేందర్ రెడ్డి, మొగులయ్య, లక్ష్మణ్, దిగంబర్, గురూజీ, పీరజి, ప్రసాద్ మహారాజ్, అశోక్, నాగ్ గౌండ, చందు, బాలు, రాము,శివ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి అభివృద్ధికి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



మల్కాజ్ గిరి పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం భారస పార్టీ అభ్యర్థి రాగిడి లక్మారెడ్డి కి మద్దతుగా ఎల్బీనగర్ నియోజకవర్గం కర్మన్ ఘాట్ నుంచి సరూర్ నగర్ వైపు వెళ్లే ప్రధాన రహదారి నందు రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ హయాంలోనే ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, అదే మాదిరిగా మల్కాజ్గిరి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి ప్రజలు పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆందోజు సత్యం చారి,పలు డివిజన్ల అధ్యక్షులు,పార్టీ శ్రేణులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జీవన్ రెడ్డి గెలుపు కోసం విస్తృత ప్రచారం..

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా



నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేసినారు( అమ్రే కాలనీలో) బాల్కొండ ఇన్చార్జ్ సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న కార్యక్రమాలను బట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించవలసిందిగా వృద్ధులకు యవనస్తులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా పోచంపాడు మాజీ ఎంపీటీసీ జాన్ బాబు పోచంపాడు మాజీ సర్పంచ్ రమేష్ ఇమ్రాన్ వహీద్ (మెడికల్) సంతోష్ అజ్జు నర్సింగ్ పాల్గొన్నారు

## బిఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా

పోచంపాడు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మైనార్టీ సోదరులు నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గెలుపు కోసం కరపత్రాలతో ఇంటింటి ప్రచారం చేసినారుమాజీ గ్రామ సర్పంచ్ మిస్బా ఆధ్వర్యంలో ఓటర్లను బాజిరెడ్డి గెలుపు కోసం మైనార్టీ సోదరులు జోరుగా ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో రాజు నజీర్ పరమేష్ మహేష్ భారీ సలీం సాగర్ అనిల్ పాల్గొన్నారు.



## మల్కాజిగిరి పార్లమెంట్ గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయం

### దేశ ప్రజలు మోడీ నే మళ్లీ కావాలంటున్నారు : వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ డివిజన్ లో మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన రోడ్ షోలో ముఖ్య అతిథి ఈటల రాజేందర్ తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం మొత్తం మరోసారి నరేంద్ర మోదీ ప్రధాని కావాలంటున్నారని అన్నారు. దేశ ప్రగతిని చూసి ప్రజలంతా బీజేపీ పార్టీకే మద్దతు తెలుపుతున్నారని అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ఈటల పట్ల మంచి స్పందన ఉందని తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంట్ గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ రోడ్ షోలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
06-05-2024


# కెసిఆర్‌ను గద్దెదించి టిఆర్ఎస్‌ని బొంద పెట్టాము

## భువనగిరి ఇన్చార్జి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

టిఆర్ఎస్ పార్టీ 90 మంది ఎమ్మెల్యేలు ఉన్న తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ 18 మంది ఎమ్మెల్యేల జోలికి వచ్చిన కెసిఆర్ ను గద్దె దించి టిఆర్ఎస్ పార్టీని బొంద పెడతానని ఆరోజే తాను శపథం చేశానని,అన్నమాట ప్రకారం కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చామని మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కి మద్దతుగా యాచారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి యాచారం మండల కేంద్రం పరిసర ప్రాంతాల నుండి ప్రజలు భారీ సంఖ్యలో తరలి రావ డంతో యాచారం మండల కేంద్రం జనసంద్రంగా మారింది. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తాను రాజకీయ ప్రసంగాలు చేయనని ఇక్కడికి వచ్చిన జనాన్ని చూస్తే చామల గెలుపు ఖాయమని అర్థమవుతుందన్నారు. భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేయాలి అన్నారు. గ్రామస్థాయిలో బిజెపి పార్టీకి ఓటు బ్యాంకు లేదని, బిఆర్ఎస్ పార్టీకి భవిష్యత్తు లేదని కెసిఆర్ జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.అనంతరం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన మీకు ఏమిచ్చినా తక్కువే అన్నారు. కాంగ్రెస్ పార్టీ పిలుపునందుకొని రాత్రి 10 గంటల వరకు ఓపికగా ఉండి కార్నర్ మీటింగ్ ను విజయవంతం చేసిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీపై మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.తన నియోజ కవర్గం కంటే ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి భారీ మెజారిటీ ఇవ్వాలని కోమటిరెడ్డి వెంకటరెడ్డి తనను కోరుతున్నారని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి భారీ మెజార్టీ ఖాయమని మల్ రెడ్డి రంగారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అనంతరం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా తాను కాంగ్రెస్ పార్టీ లో కార్యకర్తగా పనిచేశానని, సీఎం రేవంత్ రెడ్డి గతంలో నిర్వహించే అన్ని ప్రోగ్రాం లకు తాను సామాన్య కార్యకర్తగా వెళ్లి పార్టీ కోసం పనిచేశానన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో తప్పక గుర్తింపు లభిస్తుందని అందుకు తానే ఉదాహరణ అన్నారు. దేశానికి ప్రధాని అయిన నరేంద్ర మోడీ గుజరాత్ కు సీఎంగా వ్యవ హరిస్తూ ఆదాని అంబనీల సేవలో తరిస్తున్నారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ పేదలను మరింత పేదలుగా చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్,స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పోచారం సొంత గ్రామంలో మొదలైన వ్యతిరేకత

## పోచారం తనయుల వ్యవహార శైలి నచ్చక ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో జాయినింగ్స్..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గంలో గల పోచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి అధ్వారంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కుర్రోళ్ల మోహన్ , సాయిలు ,కేరళ మొగులయ్య ,చిన్నసైలు, విట్టల్, బంజారా గిరిజన నాయకుడు బానోత్ సురేష్ ,బానోత్ భీమ్ సింగ్, వీరందరూ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రవి చవాన్ అధ్వారంలో మండల అధ్యక్షులు మంత్రి గణేష్ ఆధ్వర్యంలో చేరడం జరిగింది. మొట్టమొదటిసారిగా పోచారంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జులు ఇప్పుడు వరకు చరిత్రలో అడుగు పెట్టలేరు కానీ మొట్టమొదటిసారిగా డైనమిక్ లీడర్ అయినా ఏనుగు రవీందర్‌రెడ్డి గ్రామంలో అడుగుపెట్టి వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినారు. పోచారం గ్రామవాసులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకుడు రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రతాప్ సింగ్ రాథోడ్, శ్రీనివాసరావు వ్యాపారస్తులు, కిషోర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, బోనగిరి ప్రకాష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనుమాన్లు, వెంకట్ రెడ్డి, అంజాత్ ఖాన్ , పిఎసిఎస్ చైర్మన్ దసరత్ నాయక్, తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# మునుగోడులో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

## మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు కాంగ్రెస్‌లో చేరిక

## భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేయండి

## మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పిలుపు



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

జరగనున్న పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది మునుగోడు నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్ పార్టీ చెందిన ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరి టీఆర్ఎస్ పార్టీకి శాకిస్తున్నారు. ఆదివారం మునుగోడు నియోజకవర్గానికి చెందిన అనేకమంది నియోజకవర్గం మండల స్థాయి ముఖ్య నేతలు మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శాలువాలు కప్పి స్వాగతించారు. భారతీయ జనతా పార్టీ అనుసరిస్తున్న రజక వ్యతిరేక విధానాలు, హరిజన గిరిజన మైనార్టీలకు చెందిన రిజర్వేషన్లు రద్దు పరుస్తామని బహిరంగంగా ప్రకటిస్తున్న బిజెపి అహంకార ధోరణికి, రాజ్యాంగాన్ని మారుస్తామని చెప్పుకుంటున్న బిజెపి అభ్యర్థికి డిపాజిట్ రాకుండా పోడగొట్టాలని రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గ చౌటుప్పల్ మండలానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పంతంగి గ్రామ ఇంచార్జ్ బోయ రాంచందర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్. గ్రామ శాఖ అధ్యక్షుడు సురివి రాజు గౌడ్. మాజీ ఉపసర్పంచ్ బోయ అంబేద్కర్. మునుగోడు శాసన సభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి నాయకత్వములో పని చేయడానికి కాంగ్రెస్ పార్టీ లో చేరిన రాష్ట్ర నాయకులుదూడల అశోక్ గౌడ్, నాయకులు బోయ రవీందర్,బొడిగే ఉపేందర్, మాదగోని ఎల్లయ్య, కొండే నరసింహ,బోడిగే శ్రీనివాస్,కడెం లింగుస్వామి,బీజేపీ నాయకులు ఆనగంటి ముత్యాలు,నామ యాదగిరి, ఆనగంటి నాగేష్,మస్తాన్ గార్లు.వీళ్ళందర్నీ పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చేరిక అంజిరెడ్డి. మాజీ మార్కెట్ డైరెక్టర్ బోయ యాదయ్య. జాజుల అంజయ్య. బి యాదయ్య.ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ తూర్పుంటి రవి. గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బర్రె నరసింహ.మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు జనార్ధన్. మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయ వెంకట్. గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు చేకూరి బాబు. పంతంగి యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ తూర్పుంటి వంశీ. మండల అధ్యక్షుడు బోయ నవీన్. వెలిజాల జగదీష్. అంతటి రవి. కడగంచి అన్వేష్. ఆనగంటి లింగస్వామి. బోయ సంపత్. రాజు. ఎండి ఖాదర్. బోయ వంశీ. శివ.తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి కాంగ్రెస్‌లో భారీగా చేరికలు..

## హస్తం గూటికి చేరిన గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రాజు నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ నాయకులు రాజు నాయక్ సుమారు 200మంది యూత్ సభ్యులు,యువ నాయకులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు,ఈ సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినెటర్ రఘునందన్ రెడ్డి,నరేందర్‌రెడ్డి,నాయకులు పి.సురేందర్,శేఖర్ రెడ్డి,మల్లికార్జున్ యాదవ్,వెంకటేష్ నాయక్, గిరి, దరుగుపల్లి అనిల్, శివ గౌడ్, పి.విజేందర్ రెడ్డి,వినోద్ నాయక్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ సభను జయప్రదం చేయాలి

## రాష్ట్ర ఏ విధంగా నష్టపోతుంది అనే విధానాలపై వివరించేందుకు కేసిఆర్ రాక

## నేడు ఛలో నిజామాబాద్ కేసీఆర్ భారీ ర్యాలీ రోడ్ షో

## మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల నివాసంలో నేడు రాత్రి కెసిఆర్ బస

## మరుసటి రోజు ఉదయం నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో సమావేశం

## మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏ విధంగా నష్టపోతుందో ఈ రాష్ట్ర ప్రజలకు వివరించేందుకే భారత రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిజామాబాద్ పర్యటనకు వస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. సోమవారం సాయంత్రం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నందుకు ఆయన వస్తున్న సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన ముఖ్య నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగిత్యాల నుంచి కమ్మరపల్లి, మోర్తాడ్, ఆర్మూర్ బై రోడ్డున సోమవారం సాయంత్రం నిజామాబాదు జిల్లాకు కేసీఆర్ చేరుకుంటార న్నారు. సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9:30 నిమిషాల వరకు జరిగే తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ భారీ ర్యాలీ రోడ్ షో వివరాలు ఆయన వెల్లడించారు. నిజామాబాద్ పట్టణం ర్యాలీ ప్రారంభం అవుతుందని, 5:35 నిమిషాలకు ఎన్టీఆర్ చౌరస్తా నుంచి పాత కలెక్టరేట్ గ్రౌండ్, తిలక్ గార్డెన్ చౌరస్తా, ఆర్టీసీ బస్టాండ్ మీదుగా 6 : 30లకు గాంధీ చౌక్ చేరుకుంటుందన్నారు. గాంధీ చౌక్, నెహ్రూ పార్క్ రెండు కలిపి రోడ్ షోలో కార్నర్ మీటింగ్ ప్రసంగిస్తారన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఉన్న ఏడు నియోజకవర్గాల నిజామాబాద్ అర్బన్, బోధన్, బాల్కొండ, ఆర్మూర్, జగిత్యాల్, కోరుట్ల ప్రజలు, ఆడబిడ్డలు, అన్నదమ్ములు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నిజామాబాద్ కేంద్రానికి పెద్ద ఎత్తున తరలిరావాలని ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కోరారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్నందున అవ్వలు, అక్కలు, అన్నదమ్ములు అందరూ బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రతి ఒక్కరిని కోరుకుంటున్నానన్నారు. అయితే కాంగ్రెస్, బిజెపి మోసపూరిత మాటలు చెబుతున్నారని, తెలంగాణ ఎలా నష్టపోతుందో ప్రజలకు వివరించడానికి కెసిఆర్ నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో పర్యటిస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా జగిత్యాల్ లో ఆదివారం సాయంత్రం భారీ ర్యాలీ పూర్తిచేసుకుని మరుసటి రోజు అయిన సోమవారం ఉదయం జగిత్యాల్లో కుల సంఘాల నాయకులను, తదితరులను కలుస్తారన్నారు. అనంతరం అదే రోజు సాయంత్రం నిజామాబాదుకు చేరుకుంటారన్నారు. నెహ్రూ పార్క్ వద్ద కార్నర్ మీటింగ్ ముగించుకుని నిజామాబాద్ నగరంలోని మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా నివాసంలో బస చేస్తారన్నారు. ఆ మరుసటి రోజు అయిన మంగళవారం ఉదయం నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులను, ప్రజలను, కార్యకర్తలను ఆయన కలుస్తారని బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. ఇందులో భాగంగా ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్, ఈ మూడు నియోజకవర్గాల నుంచి వచ్చే కార్యకర్తలు, ప్రజలకు పార్కింగ్ స్థలాలుగా పాత కలెక్టరేట్ గ్రౌండ్, ఇరిగేషన్ వాటర్స్, ఓల్డ్ కలెక్టరేట్ ఆఫీస్, ఆర్టీసీ ఎల్లమ్మ గుట్ట కమాన్, స్థలాల్లో వాహనాలు పార్కింగ్ చేసుకునేందుకు ఏర్పాటులు పూర్తయ్యాయన్నారు. అదేవిధంగా బోధన్, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గాల నుంచి వచ్చే కార్యకర్తలు, ప్రజలకు ఐటిఐ గ్రౌండ్, శైలజ గ్రౌండ్ లో వాహనాలు పార్కింగ్ చేసుకునే విధంగా సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేష్ రెడ్డి, బీ ఆర్ ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ విట్టల్ రావు, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగల గణేష్ గుప్తా, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, మాజీ నూడా చైర్మన్ ప్రభాకర్ రావు, ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్, బోధన్ ఎమ్మెల్యే ఆమెర్ షకీల్ సతీమణి ఆయేషా ఫాతిమా, సత్య ప్రకాష్, వివిధ జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రేస్ నాయకుల గడపగడపకు ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

మాక్లూర్ కేంద్రములో కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు మణికంఠ కన్స్ట్రక్షన్ అధినేత మూట సురేందర్ రావు ఆదేనుసారం,గడపగడపకు ప్రచారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రేస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి తాడిపత్రి (జగిత్యాల) జీవన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఇంటింటాప్రచారం నిర్వహిస్తున్నామని,మాక్లూర్ మండల బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు తెలిపారు.ప్రతిగ్రామంలో కాంగ్రేస్ నాయకులు కార్యకర్తలు ఇంటింటా నిర్వహిస్తున్నామని, ఎంపీ గా తాడిపత్రి జీవన్ రెడ్డి గెలుపు కాయమని అన్నారు.కార్యక్రమములో వీరితోపాటు మండల మైనార్టీ అధ్యక్షులు హలీం, మాక్లూర్ మాజీ సర్పంచ్ అన్నబోయిని రాజేందర్( రాజు )సీనియర్ నాయకులు రామగౌడ్,వడ్ల భూమన్న,ఊరడి సందీప్ యాదవ్,వినయ్ రెడ్డి అభిమాని ఆరీఫ్, సీనియర్ నాయకులు జంగం స్వామి, కాచర్ల లక్ష్మినారాయణ,మాజి విడిసి పట్నం పెద్ద సాయిలు, మామూళ్ళ శ్రీనివాస్ యాదవ్,తడుగం మల్లయ్య, జాఫర్, ఖాజా, పరచూరి రాముడు, మల్లేష్ గౌడ్ పరచూరి రమేష్ అన్న, షేక్ హైమద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీను నెరవేరుస్తా..

## ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జీ ప్రొద్దుటూరు వినయ్ రెడ్డి.

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తూ ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లకు ప్రత్యేక దృష్టి సారించి అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని పివిఆర్ భవన్లో విలేకరులతో ఇష్టగోష్టిగా మాట్లాడుతూ అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ గత కాంగ్రెస్ హయాంలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు చేకూరయని చెప్పారు. బిఆర్ఎస్ పాలనలో ఆర్మూర్ జర్నలిస్టులకు చేసిందేమీ లేదని వారన్నారు. అతికొద్ది రోజుల్లోనే గతంలో ఇచ్చిన ఇండ్ల స్థలాలకు సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తూ, విద్యుత్ లైను అమలు అయ్యేలా చేస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా ఇళ్ల స్థలాలు ఉన్నవారికి ప్రభుత్వ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలు, ఇప్పటివరకు ఎటువంటి లబ్ధి పొందని వారికి యుద్ధ ప్రతిపాదికన ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల సహకారంతో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటున్న జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజి గ్రంథాలయ చైర్మన్ మార చంద్రమోహన్ ,ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ వన్నెలదేవి అయ్యప్ప శ్రీనివాస్ ,మాజి మున్సిపల్ చైర్మన్ సంజయ్ సింగ్ బబ్లూ ,ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు సాయి బాబా గౌడ్ , మామిడిపల్లి మాజి సర్పంచ్ మారుతి రెడ్డి ,కౌన్సిలర్ లు కొంతం మురళి గారు చిట్టి రెడ్డి,రాజు భాయ్ పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
06-05-2024


# పేద ప్రజలకు అండగా నరేంద్ర మోడీ

**పెద్దపల్లి పార్లమెంట్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ కుటుంబ పాలన**

**బిజెపిని గెలిపిస్తే మరింత అభివృద్ధి**

**బిజెపి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాసె శ్రీనివాస్**

**జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి



కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోదీ ప్రభుత్వం గత పది సంవత్సరాల నుండి పేద ప్రజల సంక్షేమం కోసం పని చేస్తూ,పేద ప్రజల వైద్యం కోసం 5 లక్షల రూపాయల ఆయుష్మాన్ భారత్, రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి, ఉచిత కరోనా టీకాలు ఉచిత రేషన్ బియ్యం తదితర సంక్షేమ పథకాలతో పేద ప్రజలకు అండగా నిలిచారని పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాసె శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ లు తెలిపారు. చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని మండలాల పోలింగ్ బూత్ అధ్యక్షులు, బిఎల్ఏ లు, కోఆర్డినేటర్లతో ఆదివారం పట్టణంలోని సిఇఆర్ క్లబ్ లో సమావేశం నిర్వహించారు. ముందుగా రామకృష్ణాపూర్ పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రి నుండి నాగార్జున క్వార్టర్లు, బి జోన్ చౌరస్తా, రామాలయం మీదుగా పట్టణంలోని సిఇఆర్ క్లబ్ వరకు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు పోలింగ్ బూత్ అధ్యక్షులకు, బిఎల్ఎ లకు, కోఆర్డినేటర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్, శ్రీనివాస్ లు మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రజల సంక్షేమం కొరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపారని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ లో వేల కోట్ల రూపాయలతో జాతీయ రహదారులు, 6300 కోట్ల తో రామగుండం ఎరువుల కర్మాగారం పునరుద్ధరించి వందల మందికి ఉపాధి కల్పించారన్నారు. అదే విధంగా పెద్దపల్లి పార్లమెంట్ లో వేరే దళితులే లేనట్టుగా కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఒకే కుటుంబంలో ఇద్దరికీ ఎమ్మెల్యే సీట్లు ఇప్పుడు అదే కుటుంబానికి ఎంపీ సీటు ఇచ్చి మిగితా దళితులను అవమానించిందని విమర్శించారు. రాబోయే రోజుల్లో మంచిర్యాల జిల్లాలో ఏ ఒక్కరికి అవకాశం లేకుండా వివేక్ కుటుంబ సభ్యులే అన్ని పదవుల్లో ఉంటారని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే కుటుంబ పార్టీ అని, కుటుంబ పాలనకు బీజేపీ పూర్తిగా వ్యతిరేకం అని స్పష్టం చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ లో బీజేపీ అభ్యర్థి గెలిస్తే మరింత అభివృద్ధి సాధ్యమని కేంద్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే అని, మరొక సారి మోదీ ప్రధాన మంత్రి అవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ లో బీజేపీ అభ్యర్థి గెలిస్తే కేంద్ర ప్రభుత్వ నిధులతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. సింగరేణి కార్మికులకు ఐటి రియంబర్స్మెంట్ చేస్తామని, సొంతింటి కలలు నెరవేరుస్తానని హామీ ఇచ్చారు.ప్రతి పోలింగ్ బూత్ పరిధిలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరూ విశేషంగా కృషిచేసి, కమలం పువ్వు గుర్తుకు ఓటెయించి, పెద్దపల్లి ఎంపీగా గోమాసె శ్రీనివాస్ ను, కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి, ప్రధానిగా నరేంద్ర మోడీ అయ్యేలా బిజెపి ని గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, చెన్నూరు నియోజకవర్గ ప్రభారి క్యాతం వెంకటరమణ, చెన్నూరు నియోజకవర్గ కన్వీనర్ అక్కల రమేష్, బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి,మండల అధ్యక్షుడు సుంకరి రాజేందర్, నాయకులు అందుగుల శ్రీనివాస్, కే శివ, మేకల రమేష్, వేముల అశోక్, వంశీ, సప్పిడి నరేష్, మల్యాల రాజమల్లు, తుపాకుల శ్రీనివాస్, అభిలాష్, రాంటెంకి దుర్గరాజ్, పోతునూరి రాజేందర్, కట్ల తిరుపతి, ములుము రమేష్ , బైరి శ్రీనివాస్, రామ కృష్ణయ్య, శనిగారం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ దీక్ష భూమికి తరలిన యువకులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



అంబేద్కర్ ఐడియాలజీ మాదిగ యువజన సంఘం పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దీక్ష భూమికి పట్టణానికి చెందిన యువకులు శనివారం తరలి వెళ్లారు. ఈసందర్భంగా ముందుగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి, ఘనంగా ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఈ యాత్రలో అంబేద్కర్ మ్యూజియం, డ్రాగన్ టెంపుల్, లోక్ యూనివర్సిటీ తదితర వాటిని సందర్శించడం జరుగుతుందని తెలిపారు. యువత జ్ఞాన లోకం వైపు పయనించేలా, అంబేద్కర్ ఆలోచన విధానం, బోధించు, సమీకరించు, పోరాడు నినాదంతో దాదాపు 50 మంది యువకులతో యాత్రకు బయలుదేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాలిపెల్లి సురేందర్, ఎం సుమన్,తుంగపిండి ఉపేందర్, దాసరి శ్రావణ్ కుమార్, వేల్పుల కిరణ్, రామంచి తిరుపతి, వడ్లూరు వేణు, కన్నూరి రాంబాబు, రాంపల్లి శ్రీనివాస్, లింగంపల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



పట్టణంలోని సిఈఆర్ క్లబ్ సమీపంలో ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ మాట్లాడుతూ, ఎండ తీవ్రత దృష్టిలో పెట్టుకొని, ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దాహార్తులు చలివేంద్రాన్ని ఉపయోగించాలని కోరారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున ప్రజలు ఎవరు బయటకు రావద్దని, వడదెబ్బ బారిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు. పెద్దవారు ఎవరు ఎట్టి పరిస్థితుల్లో బయటికి రావద్దని, ఎవరికైనా అత్యంత అవసరం ఉంటే సొసైటీ సభ్యులకు సమాచారం అందిస్తే, వారికి కావలసిన మందులు, నిత్యావసర సరుకులు వారి ఇంటికి వద్దకే అందజేస్తామని తెలిపారు. అదేవిధంగా సొసైటీకి ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పట్టణ అధ్యక్షుడు నదిపాట రాజ్ కుమార్, కార్యదర్శి గాండ్ల సంజీవ్, సభ్యులు సకినాల శంకర్, ఎండి జావిద్ పాషా, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబటికి, తుమ్మలపల్లికి నివాళులర్పించిన తుమ్మల

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని





రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరావు తనయుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయ కులు తుమ్మల యుగంధర్ మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో ఇటీవల మరణించిన స్వాతంత్ర సమరయోధులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అంబటి వెంకటయ్య, తుమ్మలపల్లి వెంకట్రావు ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటయ్య, వెంకట్రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. తుమ్మలపల్లి వెంకాట్రావు పిల్లల చదువు ఖమ్మం లోని మంచి స్కూల్ లో ఉచితంగా చదివిస్తానని తుమ్మల యుగంధర్ భరోసా ఇచ్చారు. తుమ్మల యుగందర్ తో పాటు ఖమ్మం కారప్పొరేటరు సరిపూడి సతీష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులతోపాటు, చింతకాని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, ఆలస్యం అప్పారావు, చావా అరుణ్ కుమార్, గ్రామ పెద్దలు ఆలస్యం బసవయ్య, సిలువేరు సైదులు, అంబటి లచ్చయ్య, సత్యనారాయణ, ఏటుకూరి రవి, పసుపులేటి శ్రీనివాసరావు, ఆలస్యం శ్రీనివాసరావు, నెల్లూరి రమేష్, వెచ్చమంగపతి రావు, పాము ఏసు, అంబటి, చాగంటి రామకృష్ణ, జొన్నలగడ్డ మన్మధరావు, తోటకూరి నాగేశ్వర రావు(చిన్నా ), వంకాయలపాటి రవి, అశోక్, యల్లంపల్లి సీతారామయ్య, కుటుంబ సభ్యులు అంబటి శాంతయ్య, అంబటి పద్మ, అంబటి రాజేంద్రప్రసాద్, అంబటి శ్రీలక్ష్మి ,అంబటి పునీత్, తుమ్మలపల్లి మాధవరావు ,తుమ్మలపల్లి సరస్వతి ,తుమ్మలపల్లి రాధ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి పార్టీలు సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండల కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యాలయం లో జరిగిన సిపిఐ సీపీఎం బలపరుస్తున్న ఖమ్మం పార్లమెంట్ స్థానం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయ రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఉమ్మడి పార్టీలు కాంగ్రెస్ సిపిఐ సీపీఎం చెందిన మండల ముఖ్య నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.

## నివాళులర్పించిన యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు అంబటి వెంకటయ్య చిత్రపటానికి యుటిఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు నివాళులర్పించారు. అనంతరం వెంకటయ్య కుటుంబ సభ్యులను ఓదార్చినారు .కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చావా రవి, యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగమల్లేశ్వరరావు, జి నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు, జిల్లా కోశాధికారి వల్లం కొండ రాంబాబు, ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు ఆలస్యం బసవయ్య, సిలువేరు సైదులు, ఆలస్యం అప్పారావు, అంబటి లచ్చయ్య, అంబటి సత్యనారాయణ, చావా అరుణ్ కుమార్, ఏటుకూరి రవి , పసుపులేటి శ్రీనివాసరావు, ఆలస్యం శ్రీనివాసరావు, నెల్లూరి రమేష్, వెచ్చమంగపతి రావు, పాము ఏసు, జొన్నలగడ్డ మన్మధరావు ,తోటకూరి నాగేశ్వర రావు, వంకాయలపాటి రవి, అశోక్, కుటుంబ సభ్యులు అంబటి శాంతయ్య, అంబటి పద్మ, అంబటి రాజేంద్రప్రసాద్, అంబటి శ్రీలక్ష్మి ,అంబటి పునీత్ తదితరులు పాల్గొన్నారు.

# షిఫ్ట్ టైమింగ్ మార్పుతో కార్మికులకు ప్రయోజనం శూన్యం

**పాత పద్ధతి ప్రకారం పని వేళలు మార్చాలి**

**బొగ్గు గనుల వేలం చట్టాన్ని తెచ్చిన బిజెపిని ఓడించండి**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:




ఎండ వేడి నుండి కార్మికులకు ఉపశమనం కలిగించేందుకు యాజమాన్యం షిఫ్ట్ టైమింగ్ మార్చిందని, దానితో కార్మికులకు కలిగే లాభం శూన్యమని, పాత పద్ధతి ప్రకారం పని వేళలు మార్చాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు డిమాండ్ చేశారు. ఆదివారం ఏరియాలోని యూనియన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 48, 50 డిగ్రీల ఎండల వేడికి, ఓసిపి మిషినరీల వేడికి తట్టుకుంటూ, అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని పని చేస్తున్న కార్మికులకు గతంలో పని గంటలు తగ్గించినట్లుగా పాత పద్ధతి ప్రకారం యాజమాన్యాలు ఆదేశాలు ఇవ్వకుండా కేవలం షిఫ్ట్ ఇన్ టైం, ఔట్ టైం మార్చడం వల్ల కార్మికులకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. ఎండల వేడి నుండి కార్మికులను రక్షించాలని లేనిపక్షంలో కార్మికుల నుండి ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని సూచించారు. అదేవిధంగా కార్మికుల సంక్షేమ దృష్ట్యా అన్ని గనులు, విభాగాలు, సర్ఫేస్ లో సైతం విధులు నిర్వహిస్తున్న కార్మికులందరికీ మజ్జిగ ప్యాకెట్లు అందజేయాలని కోరారు. అదేవిధంగా యాజమాన్యం రానున్న వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని కార్మిక వాడల్లో డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ వ్యవస్థను మెరుగుపరిచి, వర్షపు నీరు కార్మికుల క్వార్టర్ల లోపలికి రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కొత్త గనులకు అనుమతులు ఇవ్వకుండా, వేలంపాటలు పెట్టి, ప్రైవేట్ వారికి అప్పజెప్పుతూ, కోలిండియా, సింగరేణి సంస్థల ఉనికి కోల్పోయేలా చేస్తూ, ప్రభుత్వ పరిశ్రమాలలో వాటాలు అమ్ముతున్నారని, కార్మికులకు సమ్మె హక్కు సైతం లేకుండా చేసేలా, కార్మిక చట్టాలను మార్చి, చట్టబద్ధత లేని కోడ్ లుగా రూపొందించిన కార్మిక వ్యతిరేక బిజెపి పార్టీని ఓడించి, ఇండియా కూటమి బలపరుస్తున్న పెద్దపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను గెలిపించాలని కార్మిక వర్గాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, వడ్లకొండ ఐలయ్య, సీనియర్ నాయకుడు అలవాల సంజీవ్, నాయకులు జోరుక వెంకటేష్, జడల ప్రవీణ్, నాగవల్లి శ్రీధర్, ధనశెట్టి సురేష్, లింగాల రమేష్, అలవాల అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ రెడ్ క్రాస్ సొసైటీ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకుడు హెన్రీ డూనాంట్ జయంతిని మే 8న ప్రపంచవ్యాప్తంగా రికార్డు సొసైటీ దినోత్సవంగా నిర్వహించుకోవడం జరుగుతుందని,ఈ సందర్భంగా నిర్వహించు కార్యక్రమాలు జయప్రదం చేయాలని సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి కోరారు. ఆదివారం సొసైటీ జిల్లా శాఖ కార్యవర్గ సభ్యుల సమావేశం మంచిర్యాల పట్టణంలోని ఆనంద నిలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ తల సేమియా దినోత్సవం, ప్రపంచ రెడ్ క్రాస్ సొసైటీ దినోత్సవం సందర్భంగా నిర్వహించు కార్యక్రమాలపై తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మే 7న అంతర్జాతీయ తలసేమియా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాల లయన్స్ క్లబ్ లో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిచంద్ర రెడ్డి, పిల్లల వైద్యుడు డాక్టర్ వేద వ్యాస్ లచే అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా మే 8న ప్రపంచ రెడ్ క్రాస్ సొసైటీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందుగా మంచిర్యాల పట్టణంలోని రెడ్ క్రాస్ ఆనంద నిలయంలో జెండా వందన కార్యక్రమం నిర్వహించి, అనంతరం వయవృద్ధుల సహాయార్థం న్యూరో సర్జన్ డాక్టర్ తిరుమలరావు తో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏర్పాటుచేసిన రెడ్ క్రాస్ చలివేంద్రంలో పుచ్చకాయలు పంపిణి చేయడం తోపాటు తలసేమియా, సికిల్ సెల్ పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ రక్త నిధి కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని సైతం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, పరిసర ప్రాంత యువకులు, స్వచ్ఛంద సేవా సంస్థలు పాల్గొని, రక్తదాన శిబిరంలో రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందూరి మహేందర్, జిల్లా కోశాధికారి సత్యపాల్ రెడ్డి, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు మధుసూదన్ రెడ్డి, కాసర్ల శ్రీనివాస్,ఉదారి చంద్రమోహన్ గౌడ్, ములకాల సత్యనారాయణ రెడ్డి, ఎడ్ల కిషోర్, కే సంతోష్ కుమార్, బుద్ధినేని సత్యనారాయణ, చుంచు శంకర్ వర్మ, కటకం హరీష్, పవన్ తివారి తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా వ్యాధిపై అవగాహన సదస్సు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:




ప్రపంచ తలసేమియా దినోత్సవం మే 7న పురస్కరించుకొని వారం రోజులపాటు తలసేమియా వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహిస్తుండగా, అందులో భాగంగా ఆదివారం మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో వాకర్స్ క్లబ్, ఫిట్నెస్ సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధులను నివారించుటకు పెళ్లికి ముందు ప్రతి ఒక్కరూ హెచ్బిఏ 2 రక్త పరీక్షలు చేసుకోవడంతో వ్యాధిని పూర్తిగా నివారించవచ్చునని తెలిపారు. ఇద్దరు వ్యాధి వాహకులు పెళ్లి చేసుకోకూడదని, ఒకరు క్యారియర్, ఒకరు నార్మల్ వాళ్లు పెళ్లి చేసుకుంటే వారికి నార్మల్ పిల్లలు పుడుతారని, ఇద్దరు క్యారియర్లు పెళ్లి చేసుకుంటే వారికి 50 శాతం మంచి పిల్లలు,25 శాతం వ్యాధి వాహకులు, 25 శాతం వ్యాధిగ్రస్తులు జన్మిస్తారని వివరించారు. వ్యాధిగ్రస్తులకు ప్రతి 15 రోజులకు ఒకసారి జీవితాంతం రక్తం ఎక్కించాలని, మెడికల్ నిబంధనలు పాటించాలని, ఖరీదైన ఐరన్సులేషన్ మందులు వాడాలని తెలిపారు. దేశంలో ప్రతి ఏటా 10 నుండి 12 వేల మంది వ్యాధిగ్రస్తులు జన్మిస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా 200 నుండి 300 మంది జన్మిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బోన్ మారో మార్పిడితో ఈ వ్యాధిని పూర్తిగా న్యాయం చేయవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరు వారి కుటుంబ సభ్యులతో హెచ్బిఏ 2 రక్త పరీక్షలు చేసుకోవాలని, జిల్లాలోని స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి, తలసేమియా వ్యాధిపై అవగాహన సదస్సులు మరింత నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు వీరాస్వామి, ఫిట్ నెస్ సెంటర్ సభ్యులు, తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం ఎంతవరకైనా పోరాడుతా.. త్యాగానికైనా సిద్ధం : పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బాన్సువాడ నియోజకవర్గంలోని నస్రుల్లాబాద్, బీర్కూరు, మండల కేంద్రాలు , బాన్సువాడ పట్టణంలో జరిగిన రోడ్ షో, కార్నర్ మీటింగ్ లలో జహీరాబాద్ బారాస పార్టీ ఎంపీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ తో కలిసి పాల్గొన్న మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి .ఈసందర్భంగా పోచారం మాట్లాడుతూ...బాన్సువాడ నియోజకవర్గంలో గత పదేళ్ళలో ప్రజలు అడిగిన, కోరిన పనులన్ని చేశాను. బాన్సువాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో నెంబర్ వన్ గా అభివృద్ధి చేశాను.బాన్సువాడ నియోజకవర్గంలో ఇళ్ళు లేని పేదలు ఉండవద్దు అనే ఆశయంతో రాష్ట్రంలో ఏ శాసనసభ్యుడు చేయని విదంగా బాన్సువాడ నియోజకవర్గానికి 11,000 డబుల్ బెడ్ రూం ఇళ్ళు తీసుకువచ్చాను.అందులో 10,000 ఇళ్ళ నిర్మాణం పూర్తయింది. డబుల్ బెడ్ రూం ఇళ్ళు నిర్మించుకున్న పేద లబ్ధిదారులకు బారాస ప్రభుత్వంలో రూ. 400 కోట్ల బిల్లులు ఇప్పించాను. ప్రభుత్వం మారిన తరువాత పెండింగ్ లో ఉన్న రూ. 26 కోట్ల బిల్లులు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మంత్రిని కోరితే ఆయన అంగీకరించారు. తరువాత ఈ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆ మంత్రి దగ్గరకు వెళ్ళి బిల్లులు ఇవ్వొద్దని చెప్పారట. బారాస ప్రభుత్వంలో రూ. 400 కోట్ల బిల్లులు ఇప్పించాను. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 26 కోట్ల బిల్లులను కూడా ఇవ్వడం లేదు.నన్ను నమ్ముకుని పేదలు అప్పులు చేసి ఇండ్లు కట్టుకున్నారు. వారి బాధ నేను చూడలేను.పార్లమెంట్ ఎన్నికల తరువాత



పదిహేను రోజుల లోపు బిల్లులు రాకపోతే నా కుటుంబ సభ్యులు, లబ్ధిదారులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తాను. పేదల కోసం ఎంతవరకైనా పోరాడుతాను. నా జీవితంలో ఎవరికి అన్యాయం చేయలేదు. గతంలో కూడా ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్‌లో చేరితేనే వ్యాపారులు నడుస్తాయని లేకపోతే బంద్ చేయిస్తానని బెదిరిస్తున్నాడు. హామీలు ఇచ్చి మోసం చేసిన రేవంత్ రెడ్డికి ప్రజలు ఓటు తో బుద్ది చెప్పాలి.బళ్ళు ఓడలు అయితాయి. మూడు నెలల తరువాత ముఖ్యమంత్రి పదవిలో ఎవరు ఉంటారో చెప్పలేం. బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ గత పదేళ్ళు గా ఉండి ఏనాడు ప్రజలకు సేవ చేయలేదు. నిధులు తేలేదు. బలహీన వర్గాల బిడ్డ అనీల్ కుమార్ ను మనమందరం కష్టపడి గెలిపించి పార్లమెంట్‌కు పంపించాలి. అందరం కారు గుర్తుపై ఓటు వేసి బారాస పార్టీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ ని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని ఓటర్ మహాశయులను విజ్ఞప్తి చేశారు. బారాస పార్టీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ మాట్లాడుతూ... అవకాశం ఇవ్వండి, మీకు సేవ చేస్తాను.మీ గొంతై ప్రజా సమస్యలను పార్లమెంట్ లో వినిపిస్తా. ఇంతకు ముందు 10 సంవత్సరాలు ఎంపీ ఉన్న వ్యక్తి, అంతకు , 5 ఏళ్ళు ఉన్నవారు ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదు.ఈ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ సమస్య పరిష్కారానికి పరిశ్రమలు రావలి. బాన్సువాడ మీదుగా నూతన రైల్వే ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇస్తున్నా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం బారాస పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎన్ డి సి సి బి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్, వైస్ చైర్మన్ షేక్ జుబేర్, రైతుబంధు సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, బాన్సువాడ సొసైటీ అధ్యక్షుడు ఏరువాల కృష్ణారెడ్డి, జిల్లా బంజారా సేవా సమితి అధ్యక్షుడు నేనా వత్ బద్య నాయక్ రాథోడ్, బారాస మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ మోహన్ నాయక్, బాన్సువాడ పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ తో పాటు బారసా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

## నసురుల్లాబాద్ మండలంలో బిజెపి నాయకుల పార్లమెంట్ ఎన్నికల ప్రచారం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం మిర్జాపూర్ గ్రామంలో బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ కి మద్దతుగా ఆదివారం బాన్స్వాడ నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్ గార్గే ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కలిపి ఉపాధి హామీ పథకం ఎంపీ లార్డ్స్ తో కలిపి గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి 26.79 కోట్లతో అభివృద్ధిని జరిపిన ఘనత మోడీ ది, బీవీ పాటీల్ దని అన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో 1230 మంది దివ్యాంగులను గుర్తించి 81 లక్షల విలువైన సహాయ ఉపకరణాలు పంపిణీ చేశారని గుర్తు చేశారు. మూడవసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పరచుకొని ఎంపీగా బీబీ పాటిల్ ని ఎన్నుకుంటే జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అర్సపల్లి సాయి రెడ్డి, దావుగారి డాకయ్య, ముత్యాల సాయిబాబా, రాజాసింగ్ ,శక్తి కేంద్రం ఇంచార్జ్ కొమ్ము ధనుంజయ్, నాంపల్లి శ్యామ్, భూత అధ్యక్షులు బామిని సంతోష్, పురం సుధాకర్, రాములు, వినీత్ ,నవీన్, శ్రీకాంత్, దండు శ్రీకాంత్, మహేందర్, లక్ష్మణ్, తదితరులు ,పాల్గొన్నారు.

## సంకల్ప సభకు బిజెపి సైనికులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



తాండ్ర వినోద రావు విజయ సంకల్ప సభకు మధిర బయలుదేరిన నాగులవంచ గ్రామ 98 ,99, 100 బూతు అధ్యక్షుల ఆధ్వర్యంలో పాల్గొన్న బిజెపి సైనికులు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కార్యకర్తలు, మద్దినేని వెంకటేశ్వర్లు నాయుడు నాగేశ్వరరావు, బల్లి పిచ్చారావు.

# బోర్లంలో మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం ఎన్నికల ప్రచారం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బారాస పార్టీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ కి మద్దతుగా ఆదివారం బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లాం గ్రామంలో ప్రచారం నిర్వహించ న బారాస పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ఈసందర్భంగా పోచారం భాస్కర్ రెడ్డి ప్రసంగిస్తూ కేసీఆర్ పాలనలో పది సంవత్సరాలు బంగారం లాగ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిదు నెలలోనే చీకటిమయం చేశారు.రైతుబంధు రావడం లేదు, కరంటు ప్రాబ్లమ్స్ మొదలయ్యాయి, ధాన్యం కొనుగోలు లేదు.తెలంగాణ ప్రజలకు అన్యాయం జరుగుతుంది.డిసెంబర్ 9న అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. 24 గంటల కరంటు ఉండేది, ఏనాడు పంటలు ఎండిపోలేదు.ఈ యాసంగిలో రాష్ట్రంలో ఇరవై లక్షల ఎకరాల పంటలు ఎండిపోయాయి.ఉన్న నీటిని సక్రమంగా వాడుకునే తెలివి లేక పంటలు ఎండబెట్టారు.మన నియోజకవర్గానికి పోచారం శ్రీనివాసరెడ్డి ఉన్నారు కాబట్టి ఇక్కడ ఎకరాం కూడా ఎండిపోకుండా ప్రణాళికబద్ధంగా నీళ్ళను వదిలి కాపాడారు.ప్రభుత్వాన్ని నడపడం కాంగ్రెస్



నాయకులకు చేతకావడం లేదు. ప్రజల జీవితాలలో మన్ను పోస్తున్నారు. పెండింగ్ లో ఉన్న రూ. 26 కోట్ల డబుల్ బెడ్ రూం ఇళ్ళ బిల్లులు ఇవ్వాలని పోచారం కోరితే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అంగీకరించారు.తరువాత ఏనుగు రవీందర్ రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దగ్గరకు వెళ్ళి బిల్లులు ఇవ్వొద్దని చెప్పాడట. పార్లమెంట్ ఎన్నికల లోపు బిల్లులు రాకపోతే కుటుంబ సభ్యులు, లబ్ధిదారులతో కలిసి కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తాను, అప్పటికీ బిల్లులు ఇవ్వకపోతే అమరణ నిరాహార దీక్ష చేస్తాను, ప్రాణత్యాగానికైనా సిద్ధమని మన నాయకుడు పోచారం ప్రకటించారు.పోచారం పేదల కోసం ఎంతవరకైనా పోరాడుతారు. ఇది జరిగి తీరుతుంది. రాజకీయలతో పేదలకు నష్టం చేయకూడదు.. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ఏనుగు రవీందర్ రెడ్డి ఏ పని చేయలేదు. ఒక్క అభివృద్ధి పనులు జరగలేదు. అందుకే ప్రజలు తిరస్కరించి తరిమారు. ఆయన ఇక్కడకు వచ్చి నీతి పలుకులు పలుకుతున్నాడు.బిజేపీ పార్టీ మతం పేరుతో రాజకీయాలు చేస్తుంది. ఎన్నికలు రాగానే రాముడి పేరుతో నాటకాలు ప్రారంభించారు.ప్రతి వ్యక్తి బ్యాంకు అకౌంట్లో పదిహేను లక్షల రూపాయలు వేస్తా, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తాం అని మోడీ అన్నడు. ఏది లేవు. ఏమైనా అడిగితే జై శ్రీరాం అంటారు. అందరం 13న జరిగే పోలింగ్‌లో కారు గుర్తుపై ఓటు వేసి బారాస పార్టీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ గారిని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలి అని ఓటర్ మహా శయులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బోర్లమ్ గ్రామ బారాస పార్టీ అధ్యక్షుడు గోపనపల్లి సాయిలు, బాన్సువాడ మాజీ ఏఎంసీ చైర్మన్ నెర్రె నరసింహులు, మండల నాయ కులు దొడ్ల వెంకటరామిరెడ్డి, గోపాల్ రెడ్డి, కమటాల శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్గౌడ్ రెడ్డి ,పర్వం రెడ్డి, మన్నె చిన్న సాయిలు ,పొట్టి లక్ష్మణ్, మమ్మాయి కాశీరాం, మంద శ్రీను, తో పాటు స్థానిక బారాసా నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్‌ను అత్యంత మెజార్టీతో గెలిపించండి



టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం బిజెపి పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కు ఓటు వేసి ఆశీర్వదించాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు భోగి కృష్ణయ్య ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం మండల పరిధిలోని ఇమ్మడి రామయ్య బంజర గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 10 సంవత్సరాలుగా వెనుకబాటుకు గురైన ఖమ్మం జిల్లా లో తాండ్ర వినోద్ రావు విజయంతో అభివృద్ధికి బాటలు వేయడం జరుగుతుందన్నారు. కేంద్రంలో బిజెపి గెలవబోతుందని జ్యోస్యం చెప్పారు. ఇక్కడ కూడా తాండ్ర వినోద్ రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నల్లమోతు రఘుపతిరావు, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు మరకల రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జంగా సత్యనారాయణ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు భుక్య రాంపండు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు పోలోజు వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల కమిషనింగ్ పకడ్బందీగా చేపట్టాలి

జిల్లా , ఎన్నికల అధికారి/కలెక్టర్ రాహుల్ రాజ్



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

13 న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కోసం ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. బీ వి అర్ ఐ టీ నర్సాపూర్ కళాశాలలో చేపడుతున్న ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు కమిషనింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. ఈవీఎంలపై సీరియల్ నెంబర్లు, అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన చిహ్నాల ఏర్పాటు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. కమిషనింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి, ఈవీఎంల పనితీరు పరిశీలించాలన్నారు. స్ట్రాంగ్‌రూమ్ నిర్వహణ వివరాలను ఏఆర్ఓలను అడిగి తెలుసుకున్నారు.

## ఘనంగా కోదుమూరి దయాకర్ జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కొదుమూరి దయాకర్ జన్మదిన వేడుకలు ఆదివారం చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని దయాకర్ తో భారీ కేకును కట్ చేయించారు. అనంతరం మండల నాయకులు మొత్తం దయాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దారం గోవిందరెడ్డి, మండల నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, గాదె శివ ప్రసాద్, సారేపల్లి శేఖర్, కేశబోయిన నరసింహారావు, గుగులోత్ బాబు, సంకా శంకర్, బుంగ శీను, ఎస్.కె ఇమ్రాన్, బానోత్ రాముడు, చాపలమడుగు లక్ష్మణ్, మెకానిక్ చారి, సిహెచ్ ప్రసాదు, ఆలకుంట రామదాసు, వెంకటేశ్వర్లు, కళ్యాణపు శంకర్, చాపలమడుగు మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోచమ్మ కుటుంబానికి సహాయం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

పట్టణంలోని 20వ వార్డుకు చెందిన మామిడాల పోచమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆదివారం ఆమె నివాసంలో వారి కుటుంబ సభ్యులకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సహాయం అందజేశారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నేతలు వారికి 25 కిలోల బియ్యం, అత్యవసర సరుకులు అందించారు. వారు మాట్లాడుతూ, పోచమ్మ అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ ఆర్థిక ఇబ్బందులు తమ దృష్టికి రావడంతో,వారికి సహాయం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఎండి ఆఫీస్ రెహమాన్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేవెల్లి శ్రీకాంత్, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి నయీమ్, నాయకులు రాంబాబు, అయిదా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## నర్సాపూర్ ఆర్డీఓ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పరిశీలన

మెదక్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికల నియమావళి అమలులో భాగంగా ఆదివారం నర్సాపూర్ ఆర్డీఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఓటు వేయడానికి వచ్చే ప్రతి పౌరునికి అధికారులు సహాయసహకారాలు అందించాలన్నారు.కలెక్టర్ వెంట , ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జిల్లాస్థాయి చదరంగ పోటీలను విజయవంతం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

పట్టణంలోని బురదగూడెం లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాల నందు మే 10న నిర్వహించు ఎస్ఆర్ఆర్ ఓపెన్ టు ఆల్ జిల్లా సాయి చదరంగం పోటీలను విజయవంతం చేయాలని టోర్నమెంట్ కన్వీనర్ ఎస్ రవీందర్,కో కన్వీనర్ కొంగల తిరుపతిరెడ్డి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చెస్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్య ఆదివారం ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్ సౌజన్యంతో, జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోటీలు స్విస్, లీగ్ పద్ధతిలో నిర్వహించడం జరుగుతుందని, పోటీలో ప్రతిభ కనబరిచిన అండర్- 9, 11, 13, 15 వయస్సు గ్రూపు బాలబాలికలకు ప్రోత్సాహ బహుమతులు అందించి,సత్కరించడం జరుగుతుందన్నారు. ఈ టోర్నమెంట్లో ప్రతిభ కనబరిచిన అండర్- 7, 17 వయస్సు గ్రూపు బాలబాలికలు ఉమ్మడి జిల్లా నుండి ప్రతి గ్రూప్ నుండి ఇద్దరు చొప్పున హైదరాబాద్ లో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. పోటీలో పాల్గొన్న చదరంగం క్రీడాకారులకు ఉచిత భోజన సౌకర్యం సైతం కల్పించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు చెస్ ఆర్బిటార్ అంబాల కల్పన సెల్ నెంబర్ 8978146456 ను సంప్రదించాలని సూచించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
06-05-2024
6

# బీజేపీ, బీఆర్ఎస్‌లకు డిపాజిట్లు దక్కవు

**కడియం కావ్య గెలుపును ఎవరు ఆపలేరు**

**వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి బర్ల సహదేవ్**



టైమ్స్‌ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

వర్దన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు శనివారం వరంగల్ జిల్లా వర్దన్నపేట మండలం చెన్నారం గ్రామంలో వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కొరకు కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వర్దన్న పేట నియోజకవర్గ అధికార ప్రతినిధి బర్ల సహదేవ్ న్యాయవాది మాట్లాడుతూ...కేంద్రంలో బీజేపీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి దేశ సామాన్య ప్రజలకు ఒరగపెట్టిందేమిలేదన్నారు. గతంలో మోడీ వాగ్దానాలు చేసిన నల్లధానం ఎక్కడ....? ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ....? 2022 వరకు దేశంలో ఉన్న పేదలకు ఇస్తనన్న ఇండ్లు ఎక్కడ ఇచ్చావు...? రాజ్యాంగ సంస్థలను కీలు బొమ్మల్లా ఆడిస్తూ ఈడీ, సిబిఐ, ఐటీ, ఈసిలను నిర్వీర్యం చేస్తున్నావు. మూడవ సారి గెలిచి రాజ్యాంగాన్ని మార్చేస్తా అంటున్నావు...? ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ, మైనారిటీలకు ఉన్న రిజర్వేషన్లను తీసేస్తా అంటున్నావు...? మరి ఎందుకు ఈ బీజేపీ పార్టీకి ఓటు వేయాలని ప్రశ్నించారు. నేడు దేశంలో చదువుకున్న యువత ఉపాధి లేక రోడ్డున పడ్డారన్నారు. దళితులకు రక్షణ లేదు. మహిళలలకు రక్షణ లేదు. విద్య వ్యవస్థను భ్రష్టు పట్టించావని విమర్శించారు. ఎన్నికలు గుర్తు రాగానే హిందూ, ముస్లింల మధ్య గొడవలు. ఆర్ఎస్ఎస్, బిజెపిల వల్ల ఈ దేశం అన్ని రంగాల్లో వెనకపడిపోయిందన్నారు. రంగు మార్చిన బీజేపీ అభ్యర్థి రమేష్ భూ బాకాసురుడు. ఆరూరి రమేష్ నువ్వు చేసిన భూ దందాలు, అవినీతి ఇంకా నియోజకవర్గ ప్రజలు మరువ లేదు. ఈ ఎన్నికల్లో నీకు డిపాజిట్ కూడా రాదని తీవ్రవి మర్శలు చేశారు. ఇక బీఆర్ఎస్ పార్టీ ఫోన్ ట్యాపింగ్, లిక్కర్ దందా, కాళేశ్వరం మెడిగడ్డ బ్యారేజ్ కుంగిపాటు, పేపర్ లికేజీలు, దళితబంధు కమిషన్లు, భూ దందాలు, ధరణి అక్ర మాలు ఇలా ఎక్కడ చూసిన అవినీతి, ఆరోపణలే ఉన్నాయన్నారు. ఇవన్నీ ఈ తెలంగాణ సమాజం మరువలేదు. నీకు ఓటు ఎందుకు వేయాలి... అంతిమంగా వరంగల్ పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యదే విజయమని జోస్యం చెప్పారు. ఆరూరి రమేష్ కు డిపాజిట్ కూడా రాదు. బీఆర్ఎస్, బీజేపీలు తలకిందులైన కడియం కావ్య గెలుపును ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు బర్ల సతీష్, గ్రామ పార్టీ అధ్యక్షులు కల్లెపు రాజు, గ్రామ యూత్ అధ్యక్షులు దొమ్మటి రాజు, మాజీ సర్పంచ్ సిందాం లక్ష్మి నారాయణ, గ్రామ సినియర్ నాయకులు పెండ్యాల బిక్షపతి, పెండ్యాల ఓదెలు, ఇలాసాగరం రాజాలు, ఇలాసాగరం సారంగపాణి, మల్లయ్య, కలకోటి దేవేందర్, కట్ట బిక్షపతి, కట్ట సుధాకర్, లింగచారి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నేత కూకట్ల తిరుపతి యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి :



పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకుడు కూకట్ల తిరుపతి యాదవ్ శనివారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి,కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మంచిర్యాల లోని తన నివాసంలో పార్టీ కండువా కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈసందర్భంగా తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను భారీ మెజార్టీతో గెలిచేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, నాయకులు మంద తిరుమల్ రెడ్డి, గుడ్ల రమేష్, రాయబారపు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడలో జోరుగా బిజెపి ఎన్నికల ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర కాలనీలో బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారంలో భాగంగా జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ గార్గే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి జరుగుతుందని, ఈ విషయం ప్రజలు గమనించాలని కోరారు. వేరే ఇతర పార్టీల మాటలు నమ్మవద్దని, అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు ,పాల్గొన్నారు.

## కెసిఆర్ ను బస్సు యాత్రలో భాగంగా మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పు కృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త – చౌటుప్పల్



కెసిఆర్ బస్సు యాత్రకు తెలంగాణ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో మెజార్టీ స్థానాలలో బిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినందుకు ప్రజలు పశ్చాత్తాపడుతున్నారని మాయమాటలు మోసపూరితమైనటువంటి హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని క్షేత్రస్థాయిలో ప్రభుత్వం మీద తీవ్ర వ్యతిరేకత ఉందని సాగునీరు తాగునీరుకు కష్టాలతో పాటు కరెంటు కోతలు ఎక్కువ అయ్యాయని ఆరు గారంటీలలో ఏ ఒక్క హామీలు కూడా నిర్దిష్టంగా అమలు చేయడం లేదని ప్రజలు గ్రహించాలని తెలంగాణ అస్తిత్వాన్ని తెలంగాణ వానిని సుస్థిరపరిచేందుకు ప్రజలు కేసీఆర్ వైపు మొగ్గు చూపుతున్నారని రెండు జాతీయ పార్టీలు కలిసి తెలంగాణపై చేస్తున్న కుట్రలను పార్లమెంటు ఎన్నికల్లో ఓట్ల ద్వారా తెలంగాణ ప్రజలు తగిన తీర్పు చెప్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాము

## పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



మండలంలోని బస్వాపూర్ శ్రీనివాస్ హెటల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళ నం జరుపుకున్నారు. 2020-21 ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు పబ్బ బాలాజీ, దాత్రిక మహేష్, అల్లాడి సంతోష్ కుమార్, పొగాకు రామచంద్రం, జనార్దన్ రెడ్డి, గోలకొండ రవి, వంగూరు సంతోష్ కుమార్, బుడ్డ యాదమ్మ, వరలక్ష్మి, విజయలక్ష్మి, అల్లాడి స్వప్న, నట్ట బాబు, ఎండి స్మైల్, వీరికి పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, వెంకటరమణారెడ్డి, యోసేపు, ఎంఈఓ సదాశివ నగర్, మాధవి ఉపాధ్యాయురాలు తదితరులు ఆత్మీయ సమ్మేళనం పాల్గొన్నారు. ఆర్థిక వెనుకబడిన ఇద్దరూ విద్యార్థులకు ఒక్కొక్కరికి 5000 చొప్పున 10000 రూపాయల ఆర్థిక సాయం విద్యార్థులు ఉపాధ్యాయులు ఆర్థిక సాయం చేశారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన శ్రీనివాస్ గార్గే

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని దశపేట గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త పండరి ఇటీవల ప్రమాదానికి గురై చేయి విరిగిపోవడంతో ఆదివారం ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ గార్గే ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దావు డాక్కయ్య, ముత్యాల సాయిబాబా, చీకట్ల రాజు, రాజాసింగ్, రాము, తదితరులు, పాల్గొన్నారు.

## బీసీ జర్నలిస్టుల సమావేశం విజయవంతం చేయాలి

**జర్నలిస్ట్ శిల్వేరి శ్రీశైలం**



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

బి.సి జర్నలిస్టుల 7న లకడికపుల్ సెంట్రల్ కోర్ట్ హెటల్‌లో నిర్వహించబడుతుందని సీనియర్ జర్నలిస్ట్ శిల్వేరి శ్రీశైలం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షులు డా.కే లక్ష్మణ్ హాజరవుతారని తెలిపారు. సమాజాన్ని ప్రభావితం చేసే మేధావి వర్గమైన జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ పరిస్థితులను అధిగమించడానికి జర్నలిస్టుల సమస్యలపై చర్చించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్నటువంటి పరిస్థితుల్లో సమాజంలో బీసీ జర్నలిస్టుల పాత్ర, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి బీసీ జర్నలిస్టులు హాజరై జయప్రదం చేయాలని సిల్వేరి శ్రీశైలం కోరారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



టైమ్స్ ఆఫ్ వార్త – ఎల్బీనగర్ ప్రతినిధి:

రాబోయే మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకొని మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని నియోజకవర్గ ప్రజలకు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు.రాగిడి లక్ష్మారెడ్డి కి మద్దతుగా చంపాపేట డివిజన్ పరిధిలోని సాయిరాం నగర్ కాలనీ పార్కు మరియు డిఫెన్స్ కాలనీ పార్కు నందు వాకర్స్ సభ్యులను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని దేవి రెడ్డి సుధీర్ రెడ్డి కోరారు.నియోజకవర్గ పరిధిలోని అన్ని పార్కులు అభివృద్ధి చేసిన ఘనత తమకే దక్కుతుందని తెలిపారు.దేశంలోనే అత్యధిక పార్కులు మన ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్నయని తెలిపారు.అలాగే ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకులను ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు.కారు గుర్తుకు ఓటు వేసి మరింత అభివృద్ధికి పునాదులు వేయాలని కోరారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన తరువాత ప్రజా సమస్యలు గాలికి వదిలేయడం జరిగిందని అన్నారు.ప్రజలు ఇప్పుడు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు.వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో పలువురు సీనియర్ నాయకులు,మహిళలు,వాకర్స్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ.. కూకట్పల్లి ఇన్చార్జి బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం చేస్తుందని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. పలు చర్చిల పాస్టర్ల ఆహ్వానం మేరకు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బండి రమేష్ ఆదివారం కెపిహెచ్బి కాలనీలోని పలు చర్చిల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కాలనీ రోడ్ నెంబర్ వన్ లోని ట్రినిటీ లూథరన్ చర్చి, లార్డ్ గ్రేస్ మినిస్ట్రీస్ చర్చిల్లో అదివారం ప్రార్థనల్లో రమేష్ పాల్గొన్నారు. అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని చెప్పారు. మల్కాజ్గిరి పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతను గెలిపించాలని కోరారు. సునీత ఓ మహిళగా ఎంతో అనుభవజ్ఞురాలు నిబద్ధతతో రాజకీయాలు నిర్వహిస్తున్నారని తప్పనిసరిగా ఆమెను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల మైఖేల్, జార్జ్ హెర్బర్ట్ కొడారి ఏసు పాదం ప్రేమ మూర్తి తిమోతి సునీత హెర్బట్ కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్ రెడ్డి ,గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, రాజపుత్, శివ చౌదరి , తదితరులు పాల్గొన్నారు...

## ఒంటరి మహిళ అంత్యక్రియలకోసం 5000ల ఆర్థికసాయం

**సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెపట ముత్యం రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్



మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెద గ్రామంలో పల్లె ఆశయ్య సోదరి పల్లె లక్ష్మి 58 సంవత్సరాలు ఒంటరి మహిళ అనారోగ్యంతో మరణించడంతో అంత్యక్రియల కోసం కాంగ్రెస్ సీనియర్ నాయకులు చప్పేట ముత్యంరెడ్డి గారు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ చప్పేట నరసింహారెడ్డి తాజా మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేశ్, బొమ్మన స్వామి , కోతి రాములు మాజీ గ్రామ కో ఆప్షన్ సభ్యులు బొమ్మన శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బాజా రమేష్ , కాకి రాజయ్య నంద్యాల కరుణాకర్ రెడ్డి బొమ్మన కనకరాజు బొమ్మను మల్లేశం పల్లె బుచ్చయ్య ఆకుల ఎల్లం ఆకుల తిరుమల్, చాకలి నరసింహులు మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## సికింద్రాబాద్- టు బర్హంపూర్‌ల మధ్య ప్రత్యేక రైళ్లు

సికింద్రాబాద్ నుంచి బర్హంపూర్‌కు దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. సికింద్రాబాద్– టు బర్హంపూర్‌ల మధ్య ప్రత్యేక రైళ్లు ఈ నెల 11, 14వ తేదీల్లో నడుపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. బర్హంపూర్ –టు సికింద్రాబాద్ మధ్య 12, 15 తేదీల్లో ఈ రైళ్లే పరుగులు తీస్తాయని దక్షిణ మధ్య రైల్వే వివరించింది. సికింద్రాబాద్ –టు బర్హంపూర్ రైలు ఆయా రోజుల్లో రాత్రి 8.45 గంటలకు బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 2.45 గంటలకు గమ్యస్థానం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బర్హంపూర్ నుంచి సాయంత్రం 4.45 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10.05 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు జంక్షన్, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, ఎలమంచి, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, శ్రీకాకుళం రోడ్డు, నౌపాడ జంక్షన్, పలాస, సోంపేట, ఇచ్చాపురం మీదుగా రాకపోకలు సాగిస్తుందని దక్షిణ మధ్య రైల్వే వివరించింది.

## పంట నేలపాలు

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

రాష్ట్రంలో పలుచోట్ల ఆదివా రం ఈదురు గాలులతో వర్షం కురిసింది. ఈ అకాల వర్షం అపారనష్టాన్ని తె చ్చి పెట్టింది. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షం బీభత్సం సృష్టించింది. విద్యుత్ స్తంభాలు నేలకొరిగి విద్యుత్ అంతరాయం కలిగింది. ఇండ్ల పైకప్పులు కూలి పోయాయి. పిడుగు పాటుకు ముగ్గురు బలయ్యారు. అనేక చోట్ల పశువులు మృత్యువాత పడ్డాయి. కొన్ని చోట్ల ధాన్యపు రాశులు తడిసి ముద్దయ్యాయి. దీం తో రైతులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. వరంగల్ జిల్లాలో వర్షం కురిసింది. ములుగు జిల్లా ఏటూరునాగారం సబ్ డివిజన్ వ్యాప్తంగా ఉరుములు, మెరు పు లతో కూడిన వర్షం కురిసింది. ఖమ్మంలో ఒక్కసారిగా వర్షం దంచి కొట్టింది. నల్గొండ జిల్లాలో అక్కడ క్కడ తేలికపాటి వర్షం కురిసింది. మరోవైపు ఉమ్మడి వరంగల్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. పిడుగుపాటుకు ఇద్దరు రైతులు మృతి చెందా రు. ములుగు జిల్లా ఏటూరు నాగారంలో రైతు బాస బుల్లయ్య (46), జనగామ జిల్లా రఘునాథపల్లిలో రైతు దాసరి అజయ్(39) పిడుగు పా టుకు మృతి చెందారు. రంగారెడ్డి జిల్లాలో ఆమనగల్లు పట్టణలో ఆదివారం సా యంత్రం కురిసిన అకాల వర్షంతో పిడుగుపాటుకు గురై ఓ మహిళా రైతు మృ తి చెందింది. అలాగే ములుగు జిల్లా ఏటూరునాగారంలో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసింది. ముఖ్యంగా ఏటూరు నాగారం మండల కేంద్రంలో గాలి దుమారంతో కూడిన భారీ వర్షం కురిసింది. గాలి వేగానికి పలుచోట్ల ఇండ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. అక్కడక్కడ పశువులు కూడా మృత్యువాత పడ్డాయి. నల్గొండ జిల్లాలోని చిట్యాల్ లోని శాంతి నగర్ లో పిడుగు పడి కొబ్బరి చెట్టు కాలిపోయింది. ఈదురు గాలులకు చెట్లు కూలిపోయాయి. మహబూబా బాద్ జిల్లా కేసముద్రంలో ఉరుములుతో కూడిన వర్షం వల్ల కేసముద్రం వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పోసిన మొక్కజొన్న, వరి రాశులు తడిసి పోయాయి. ధాన్యం రాశుల్లోకి వర్షం నీరు చేరిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## చనిపోయిన కుటుంబానికి ఆర్థిక సాయం

**బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు భాస్కర్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్

మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడలో పల్లె ఆశయ్య అక్క లక్ష్మి చనిపోయిన విషయం తెలుసుకున్న భారస పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రావు లక్ష్మి అంత్యక్రియల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు ఎంపీటీసీ బాలరెడ్డి, ఆకుల మహేష్,కిష్టాగౌడ్, బొమ్మేన మల్లేశం,రాగులు బాబు ద్వారా 5000 సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో సిద్దారములు, అశోక్,బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు. కాకి రాములు భార్య చనిపోయినందున వారికి కూడా సహాయం చేశారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
06-05-2024


## మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కాంగ్రెస్ నేతల సమీక్ష



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన పట్నం సునీత మహేందర్ రెడ్డి కి మద్దతుగా ఎన్నికల ప్రచారం, విజయానికి సంబంధించిన కార్యాచరణ పై ఆదివారం మధ్యాహ్నం హబ్సిగూడ లో జరిగిన సమీక్ష సమావేశానికి టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్, హాజరయ్యారు. పార్లమెంట్ పర్యవేక్షకురాలిగా సిడబ్ల్యుసి సభ్యురాలు, ఎంపీ జ్యోతి మణి,పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జిలు బండి రమేష్,వెన్నెల, పరమేశ్వర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గంలో జరుగుతున్న ప్రచార శైలి, చేపట్టాల్సిన కార్యక్రమాలపై పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం అనుసరించాల్సిన కార్యక్రమాలపై వారు సమీక్షించారు.

## బాన్సువాడ మున్సిపాలిటీలు పర్యటించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు మిశ్రి గల్లీలో మాజీ శాసనసభాపతి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యుడు, పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పర్యటించి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, బాన్సువాడ సొసైటీ చైర్మన్ ఏరువాల కృష్ణారెడ్డి ,తోపాటు స్థానిక బారసా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, తదితరులు, ఉన్నారు.

## మండల ప్లంబింగ్ నూతన కార్యవర్గం ఎన్నిక

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల ప్లంబింగ్ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మరుపట్ల భాస్కర్, ఉపాధ్యక్షులుగా కొండేటి శ్రీనివాస్, ముఖ్య సలహాదారునిగా కుంట కుమార్, ప్రధాన కార్యదర్శిగా పెసరి శీను, కోశాధికారిగా రామగిరి బానును నూతన కార్యవర్గంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా ఎండి కాజా పాషా, ప్రశాంత్, రాజు, మురళి తదితరులను ఎన్నుకున్నారు.

## బీఆర్ఎస్ సోషల్ మీడియా మరింత అప్రమత్తంగా ఉండాలి

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:



ములుగు జిల్లా కన్నాయిగూడెం బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి కావిరి అంజన్ రావు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ మీడియా ఇంచార్జులు అంద రూ దయచేసి పోలింగ్ రోజు (మే13) వరకు మరింత యాక్టివ్ గా ఉండాలని, ఇతర పార్టీల మోస పూరిత ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టేవిధంగా సిద్దంగా ఉండాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మేమందరం కాంగ్రెస్, బీజేపీ పార్టీల అసత్య ప్రచారం ఆరోపణలు చేస్తున్న సోషల్ మీడియాతో యుద్ధం చేస్తున్నామని, కాబట్టి మనమందరం దయచేసి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నేడు సోషల్ మీడియా ఒక పెద్ద ఆయుధం కాబట్టి కొన్ని పనికిమాలిన పార్టీలు మన పార్టీపై ఆరోపణలు చేస్తూ, ఇబ్బందులను సృష్టిస్తున్నాయని ఐనా వాటిని మనం సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామని, ఇంకా సమిష్టిగా ఎదుర్కోవాలని అన్నారు. మనందరం కష్టపడి పని చేయాలని, ఖచ్చితంగా మన బీఆర్ఎస్ పార్టీ 11 ఎంపీ సీట్ల కంటే ఎక్కువ సీట్లను గెలుచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# జన సభను విజయవంతం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

వరంగల్ లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఈ నెల 8వ తేదిన నిర్వహించనున్న జన సభను విజయవంతం చేయాలని మాజీ శాసన సభ్యులు, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ అన్నారు. వర్ధన్నపేట మండల పరిధిలోని నల్లబెల్లి, ఉప్పరపెల్లి అనంతరం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో పట్టణ కన్వీనర్, వరంగల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పెద్దూరి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన జన సమీకరణ సమీక్షా సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కొండేటి శ్రీధర్ హాజరై, ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ వరంగల్ జిల్లాకు విచ్చేయడం మన అదృష్టమని, ఎనిమిదో తేదీన ప్రధాని మోడీ పాల్గొనే జనసభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఇందుకు వర్ధన్నపేట మున్సిపాలిటీతో పాటు మండలంలోని అన్ని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో జన సమీకరణ చేయాలని కోరారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గ్రామాలతో పాటు అన్ని పట్టణ కేంద్రాల నుంచి భారీగా ప్రజలు వచ్చేలాగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు, జన సభ కార్యక్రమ పట్టణ ఇంచార్జ్ సిద్ధం నరేష్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి రాజేశ్వరరావు, వరంగల్ జిల్లా నాయకులు వన్నాల వెంకటరమణ, పట్టణ పూర్వాధ్యక్షులు కొండేటి సత్యం, ఎస్సీ మోర్చా వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు ఐత రవి, పట్టణ ఉపాధ్యక్షులు గిరి



ప్రసాద్, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు కొండేటి బాబు, సీనియర్ నాయకులు బొంపల్లి దేవేందర్, తేజా నాయక్, నాయకులు అంబుత్ దేవేందర్, రాయినీ నరేందర్, కొండేటి మధు తదితరులు పాల్గొన్నారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకే

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆదివారం తుర్క యాంజాల్ మున్సిపాలిటీ పరిధిలో వివిధ కాలనీ అసోసియేషన్ ప్రతినిధుల ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి విచ్చేసి చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయం నల్లేరు మీద నడకేనని పార్టీ నాయకులు శ్రేణులు మరింత కష్టపడి భారీ మెజారిటీ అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి కోసం తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. భువనగిరి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక మున్సిపల్ చైర్మన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి,వైస్ చైర్మన్ గుండ్ల పల్లి హరిత ధనరాజ్ గౌడ్,జిల్లా డిసీసీబి చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య,పీసీసీ ప్రచార కమిటీ సభ్యులు కొత్తకుర్మ శివకుమార్,పీసీసీ సభ్యులు కాకుమాను సునీల్, పార్టీ ప్రెసిడెంట్ కొత్తకుర్మ మంగమ్మ,ఫ్లోర్ లీడర్ కోశిక ఐలయ్య, కౌన్సిలర్లు మేతరి అనురాధ దర్శన్, పుల్లగూరం కీర్తన విజయానంద్ రెడ్డి, గుండా భాగ్యమ్మ ధనరాజ్,నారని కవిత శేఖర్ గౌడ్,సీనియర్ నాయకులు నోముల కృష్ణ గౌడ్, తాటి చెట్టు అశోక్ గౌడ్,పూజారి శంకర్ గౌడ్ సామ భీమ్ రెడ్డి, కుంట గోపాల్ రెడ్డి, కొత్త కుర్మ కుమార్,వివిధ కాలనీ ల ప్రతినిధులు పాల్గొన్నారు.



# కమ్యూనిస్టు సిద్ధాంత మూలపురుషుడు కారల్ మార్క్స్



టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:

పేదల కష్టాలు తొలగించే కమ్యూనిస్టు సిద్ధాంత మూలపురుషుడు కారలు మార్క్స అని సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ (ప్రజాపంద)మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. ఆదివారం తోర్రుర్ మండలం మదూరు గ్రామంలో కమ్యూనిస్టు మూల సిద్ధాంత మూలపురుషుడు త్వరలో మార్క్స 206వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్క్సిస్టు దృక్పదంతో గుర్తించిన మార్క్స శ్రమ దోపిడిని గుర్తించిన కమ్యూనిస్టు మూల సిద్ధాంతాన్ని తయారు చేశారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా పారిస్ కమ్యూన్, రష్యా, చైనా, తూర్పు యూరప్ దేశాలలో విముక్తిని సాధించిన గొప్ప సిద్ధాంతంను మార్క్స రచించారని అన్నారు. భారతదేశంలో స్వాతంత్ర పోరాటంలో వలస వ్యతిరేక పోరాటాలలో ఎనలేని త్యాగాలు చేసిన కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతం వెలుగులో ప్రాణాలర్పించారని అన్నారు. నరేంద్ర మోడీ దేశ ప్రధానిగా దేశ సహజ, సర్వ సంపదలను అదాని, అంబానీలకు కట్టబెడుతూ, మతం ముసుగులో దేశాన్ని విభజించి కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో నాణ్యమైన వైద్యం విద్యను అందించడంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయటంలో మోడీ ముందు ఉన్నాడన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) పద్ధతులను డివిజన్ కార్యదర్శి ముంజంగంపల్లి వీరన్న, నాయకులు యండి షరీఫ్, భీమ, అశోక్ రెడ్డి, యాకు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ జీతగాళ్ళు.. బీజేపీ ప్రభుత్వాన్ని చిత్తు చిత్తుగా ఓడిద్దాం

### సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.సత్యం

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



బాలానగర్ పారిశ్రామిక వాడలో సీపీఎం పార్టీ బైక్ ర్యాలీ ఇండియా కూటమి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి. సత్యం, తెలంగాణ ప్రదేశ్ కమిటీ నాయకులు భూపతి రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జీ ఐలాపురం రాజశేఖర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ కీలుకాని లక్ష్మణ్, ప్రగతి నగర్ కార్పొరేటర్ వెంకటరామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఆర్థిక, సామాజిక, అసమానతలు విపరీతంగా పెరుగుతున్నాయని, నిరుద్యోగం, నిత్యవసర వస్తువుల ధరలు పూర్తిగా ఆకాశాన్నంటేలా దేశ ప్రజలకు మంట పుట్టిస్తున్న బీజేపీ ప్రభుత్వ మని ఆవేదన వ్యక్తంచేశారు. సిస్స్ బ్యాంకుల్లో దాచిన ఉన్న నల్లధనాన్ని దేశంలోని ప్రతి కుటుంబానికి రూ. 15 లక్షలు ఇస్తానని, జన్ ధన్ ఖాతాలోకి వేస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రభుత్వ సొమ్మును సహజ వనరులను పూర్తిగా దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు అమ్మేస్తున్నారన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక దేశంలో అంబానీ, ఆదాని ఆస్తులను పెంచేందుకు పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిరుద్యోగం, ప్రైవేటీకరణతో మాత్రం దేశంలో పెరిగిపోయాయన్నారు. దేశం రక్షించబడాలంటే మోడీ ప్రభుత్వం గద్దె దిగాల్సిందేనన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అశోక్, జిల్లా కమిటీ సభ్యులు ఎం. శంకర్, కృష్ణా నాయక్, చంద్రశేఖర్, కరుణ, వెంకట నరసయ్య, బాలు, దేవదానం, తదితరులు పాల్గొన్నారు.

## కిన్నెర మొగులయ్యతో కెటిఆర్ భేటీ



ప్రముఖ తెలంగాణ జానపద కళాకారుడు పద్మశ్రీ కిన్నెర మొగులయ్యను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదివారం కలిశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేకంగా మంజూరు చేసిన కళాకారుల పెన్షన్ నిలిపివేయడంతో ఆయన కూలీ పని చేసుకుంటున్నట్లు వచ్చిన వార్తల పట్ల స్పందించిన కెటిఆర్, మొగులయ్య ఆర్థిక ఇబ్బందులపై ఆరా తీశారు. ఈ మేరకు కెటిఆర్ మొగులయ్యకు కొంత ఆర్థిక సహాయం చేశారు. ఆయనను అన్ని విధాలా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. మొగులయ్యకు వెంటనే గత ప్రభుత్వం ఇచ్చిన కళాకారుల పెన్షన్‌తో పాటు అన్ని రకాల హామీలను నెరవేర్చాలని కెటిఆర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మొగులయ్య లాంటి జానపద కళాకారులు తెలంగాణకి గర్వకారణమని వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని గుర్తు చేశారు. కెటిఆర్ తనకు చేసిన సహాయానికి మొగులయ్య ధన్యవాదాలు తెలిపారు. రోజువారి జీవితం గడపడడమే కష్టం ఉన్న ప్రస్తుత సందర్భంలో కెటిఆర్ చేసిన సహాయం పట్ల మొగులయ్య సంతోషం వ్యక్తం చేశారు.

### చార్ సౌ అనేది సీట్ల గురించి కాదు..పెట్రోల్ రేట్ల గురించి : ఎక్స్‌లో కెటిఆర్

పెట్రోల్ ధరలతో ఇప్పటికే సామాన్యుడి నడ్డి విరుస్తున్న కాషాయపార్టీ, అబ్ కీ బార్ చార్ సౌ పార్ అని నమ్మి ఓటేస్తే ఇగ ఆగమే అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా బిజెపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బిజెపి అంటున్న చార్ సౌ అనేది సీట్ల గురించి కాదని, పెట్రోల్ రేట్ల గురించి అని ఎద్దేవా చేశారు. 2014లో లీటర్ పెట్రోల్ 70 రూపాయలు ఉండగా, 2024లో 110కు చేరిందన్నారు. ఈ సారి బిజెపి అధికారంలోకి వస్తే 2029 నాటికి లీటర్ పెట్రోల్ 400 అవుతుందని మండిపడ్డారు. పెట్రోల్ పెరుగుదలపై బిఆర్ఎస్ రూపొందించిన వీడియోను కెటిఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు.

TIMES OF VARTHA (06-05-24)_times of varha main (13-2).qxd 5/6/2024 5:08 AM Page 8





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
06-05-2024



# లౌకికవాదం.. మతోన్మదవాదం మధ్య జరుగుతున్న మహా సంగ్రామ పార్లమెంట్ ఎన్నికలు

**ప్రతి రాజకీయ పార్టీకి ఓటు బ్యాంకు సాధనాలుగా మారిన ముస్లిం మైనార్టీలు**

**మైనార్టీ పదవుల పంపకాలలో పక్షపాతం చూపిస్తున్న ప్రభుత్వాలు**

టైమ్స్ ఆఫ్ వార్త : యాదాద్రి





తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీ యుద్దీన్ గౌరి

స్వాతంత్ర్య అనంతరం జరిగిన ప్రతి పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల అనంతరం ప్రతి రాజకీయ పార్టీలు గణనీయంగా కలిగిఉన్న ఓట్లను గంప గుత్తగా వాడుకొని, పదవుల పంపకాల సమయంలో మొండి చేయి చూపిస్తుందన్న అపవాదాన్ని జాతీయ కాంగ్రెస్ పార్టీ మూట కట్టుకున్న విషయం విధితమే. మరో 8 రోజుల్లో జరగ బోవు పార్లమెంట్ ఎన్నికలు భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీలకు ప్రతిష్టా త్మకంగా మారనున్నాయి. భారతీయ జనతా పార్టీ రాజ్యాంగాన్ని మార్చబోతు న్నదని, ముస్లిం మైనారిటీల రిజర్వేషన్లను తొల గించబోతున్నదని బాహాటంగా కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం నిత్యం ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వంతో పాటు ఆయా రాష్ట్రాలలో కలిగి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాల తోనే ముస్లిం మైనార్టీలకు సామాజిక న్యాయం, లౌకిక వాద పరిరక్షణ సాధ్యమౌన్నదని మైనార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు కాంగ్రెస్, బిజెపిలు ఒకటేనని టిఆర్ఎస్ ఆరోపిస్తుంది. ఈ నేపథ్యంలో జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు ఓటములను ప్రభావితం చేసేది ముస్లిం మైనారిటీ ఓట్లే అన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆర్ఎస్ఎస్ భావజాలం కిలిగి దాని అనుబంధ సంస్థల సహాయ సహకారాలతో వారిదైన శైలిలో అధికారాన్ని చాలా ఇస్తున్న సం గతి తెలిసిందే. వారి భావజాలానికి అనుగుణంగా భారతీయ జనతా పార్టీ ముస్లిం మైనార్టీలకు ఎటువంటి పరిస్థితులలో సీట్లు కేటాయించే పరిస్థితి లేనప్పటికీ ముస్లిం మైనార్టీల ఓట్ల కోసం పరోక్షంగా ప్రయత్నాలు జరుగుతున్నదన్న విషయం నగ్నసత్యమే. జాతీయ కాంగ్రెస్ పార్టీ తోపాటు, ప్రాంతీయ పార్టీ అయిన టిఆర్ఎస్ పార్టీలు తమతోనే ముస్లిం మైనార్టీల సామా జిక న్యాయం సాధ్యమంటూ ముమ్మరంగా ప్రచారం నిర్వహిం చుకుంటున్న సంగతి తెలిసిందే. మధోన్మాదంతో రాజకీయాలు చేస్తున్న భారతీయ జనతా పార్టీ మరో మారు కేంద్రంలో అధికారం లోకి వస్తే భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చ డమేగాక అణగారిన వర్గాలతో పాటు ముస్లిం మైనార్టీలకు కల్పిస్తున్న రిజర్వేషన్లను రద్దు చేస్తామని బాహాటంగా ప్రకటిం చిన భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ఓడించాలంటూ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. కానీ వీరు పదవుల పంప కాల సమయంలోలో జనాభా ప్రాతిపదికన కేటాయింపుల విషయం వచ్చినప్పుడల్లా ముస్లిం మైనార్టీలకు కరివేపాకుల సవితి ప్రేమ చూపిస్తూ మొండి చేయి చూపిస్తున్న విషయం విధితమే. అంతేగాక 10 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్రంలో అధికారానికి దూరం ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీలు ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాగలి గిన విషయం తెలిసింది. జరగబోవు పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ కూడా మైనార్టీ ఓట్ల కోసం తాపత్రయ పడుతుంది. కానీ కేసిఆర్ పదవీకాలంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, మైనార్టీ వర్గాల వ్యతిరేక బిల్లుల ను సమర్థించుకుంటూ పోయి మైనార్టీల సామాజిక న్యాయం తమతోనే సాధ్యమంటూ బృహన్నల కుటిల రాజకీయం చేస్తూందని కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ యుద్దిన్ గౌరి ఆరోపిస్తున్నారు. గతంలో మైనార్టీల సంక్షేమం, విద్యాభివృద్ధి, ఆర్థిక అభివృద్ధి కోసం నియమించబడ్డ జస్టిస్ సచార్ కమిటీ, రంగనాథ్ మిశ్రా కమిషన్ల సిఫారసుల మేరకు రాష్ట్రంలోని మైనార్టీల స్థితిగతులు దళితుల కన్నా వెనుకబడి ఉన్నాయని ఇచ్చిన స్పష్టమైన నివేదికలను ఆయా ప్రభుత్వాలు పరిగణలో తీసుకోలేదని రఫి యుద్దీన్ గౌరీ ఆరోపించారు. అయినప్పటికీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ముస్లిం మైనారిటీలు గంపగుత్తగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓట్లు వేసి గెలిపించిన విషయం అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాజ్యాంగ పరిరక్షణ కోసమైనా, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తెచ్చేందుకు మరో 8 రోజుల్లో రాష్ట్రంలో జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ఓటములకు శాసించే స్థాయిలో ఉన్న మైనార్టీ ఓట్లు గంపగుత్తగా మరో మారు కాంగ్రెస్ పార్టీకి వేసి గెలిపిస్తే మరో మారు కేంద్రం లో భారతీయ జనతా పార్టీ అధికారంలో రాకుండా చేయ గలుగుతామని టిపిసిసి మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాలక్రితం కేంద్రంలో నమ్మశక్యం గాని హామీల వర్షం బూచిగా చూపి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం అగ్రవర్ణాలకు కొమ్ముకాస్తూ హరిజన గిరిజన మైనార్టీ వర్గాలపై దమనకాండ సాగిస్తూన్న తరుణంలో దేశవ్యాప్తంగా ముస్లిం మైనారిటీలు, హరిజన గిరిజన వెనుకబడిన వర్గాలు కాంగ్రెస్ పార్టీ సమర్థించు ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిం చాలని పిలుపునిచ్చారు


## నాకు సొంత పిల్లలు లేరు : ప్రధాని మోడీ



సమాజ్‌వాది పార్టీ (ఎస్పి), కాంగ్రెస్ 'ఆనువంశిక రాజకీయాల'పై ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం విరుచుకుపడ్డారు. ప్రతిపక్ష కూటమి భాగస్వాములు తమ సొంత కుటుంబ ప్రయోజనార్థం పని చేస్తుండగా తాను దేశ తదుపరి తరాలకు మెరుగైన భవిష్యత్తును నిర్మిస్తున్నానని మోడీ తెలియజేశారు. తన గురించి, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ గురించి మోడీ ప్రస్తావిస్తూ, 'మాకు పిల్లలు లేరు. మీ పిల్లల కోసం మేముపని చేస్తున్నాం' అని చెప్పారు. ఎస్పి వ్యవస్థాపకుడు, 2022లో మరణించిన ములాయం సింగ్ యాదవ్ సొంత జిల్లాలో ఎటావాలో లోక్‌సభ ఎన్నికల ర్యాలీలో ప్రధాని ప్రసంగించారు. వచ్చే వెయ్యి సంవత్సరాలకు భారత్ శక్తిమంతమైన దేశంగా కొనసాగేలా చూసేందుకు తాను పునాది వేస్తున్నానని కూడా ప్రధాని తెలిపారు. 'మోడీ ఈ పని చేస్తున్నది ఎందుకంటే మోడీ ఉన్నా లేకపోయినా దేశం ఎల్లప్పుడూ ఉంటుంది. ఎస్పి, కాంగ్రెస్‌వారు ఏమి చేస్తున్నారు? వారు తమ భవిష్యత్తు, తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు' అని ఆయన అన్నారు. ఎస్పి, కాంగ్రెస్ నినాదాలు 'అసత్యాలు' అని, వారి 'ఉద్దేశాలు కూడా మంచివి కావు' అని ప్రధాని విమర్శించారు. 'వారు తమ కుటుంబాలు, తమ వోటు బ్యాంకుల ప్రయోజనార్థమే పని చేస్తుంటారు' అని ఆయన ఆరోపించారు. 'మోడీ తమ వోటు బ్యాంకు బుజ్జగింపును బహిర్గతం చేసినందున మన ప్రజాస్వామ్యం, మన రాజ్యాంగం గురించి అబద్ధాల ప్రచారానికి శక్తివంచన లేకుండా వారు ప్రయత్నిస్తున్నారు' అని ప్రధాని ఆరోపించారు. ప్రతిపక్ష ఇండియా కూటమిలో భాగస్వామ్య పక్షాలైన ఎస్పి, కాంగ్రెస్ మిత్ర పక్షాలుగా ఉత్తర ప్రదేశ్‌లో ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయి. ఆ రెండు పార్టీలపై విమర్శనాస్త్రాలను మోడీ సంధిస్తూ, 'ఆ ఆనువంశిక వ్యక్తుల వారసత్వ చరిత్ర ఏమిటి%డ% కార్లు, బంగళాలు, రాజకీయ పలుకుబడి. కొందరు మైన్‌పురి, కన్నౌజ్, ఎటావాలను తమ జాగీర్లుగా పరిగణిస్తుంటారు, కొందరు అమేథి, రాయబరేలిలను తమ జాగీర్లుగా భావిస్తుంటారు' అని అన్నారు. 'మోడీ సృష్టించిన వారసత్వ సంపద ప్రతి ఒక్కరి కోసం. 2047లో, మీ కుమారుడు, కుమార్తె కూడా ప్రధాని లేదా ముఖ్యమంత్రి కావాలని వాంఛిస్తున్నా. రాజకుటుంబాల వారసులు మాత్రమే పిఎం లేదా సిఎం కాగలరన్న దుష్ట సంప్రదాయాన్ని ఈ 'చాయివాలా' ఛేదించాడు' అని మోడీ చెప్పారు.

## తెలంగాణ పథకాలు దేశవ్యాప్తంగా అమలు

(మొదటి పేజీ తరువాయి)..



ఆదిలాబాద్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజవకర్గాల ఎన్నికల ప్రచారంలో భాగంగా.. నిర్మల్ జిల్లా కేంద్రం, గద్వాల జిల్లా ఎర్రవల్లి చౌరస్తా దగ్గర నిర్వహించిన ఎన్నికల జనజాతర సభలో రాహుల్ గాంధీతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ప్రధాని మోడీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేయడం అంటే రిజర్వేషన్లను తొలగించడమేనని చెప్పారు. రాజ్యాంగాన్ని కూలగొట్టడం ద్వారా బీజేపీ రిజర్వేషన్ వ్యవస్థను నాశనం చేయాలని చూస్తోందని విమర్శించారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే 50శాతం ఉన్న రిజర్వేషన్లను మరింత పెంచుతామని తెలిపారు. 80శాతం ఉన్న పేదలకు నిధులు అందించడంతో పాటు వారి హక్కులు పరిరక్షిస్తామని భరోసా ఇచ్చారు. తెలంగాణలో ఇప్పటికే ఆరు గ్యారంటీల ద్వారా వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలను దేశంలోనూ అమలు చేసేలా కృషిచేస్తామని హామీ ఇచ్చారు. కుటుంబంలోని ప్రతి మహిళ ఖాతాలో ఏడాదికి రూ.లక్ష వారి ఖాతాల్లో జమ చేస్తామని హామీనిచ్చారు. ఇందుకు సంబంధించి పేదల జాబితా తయారుచేస్తున్నామని అన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా డిప్లమా, డిగ్రీ, పీజీ చేసిన నిరుద్యోగ యువతకు ఏడాది పాటు శిక్షణ అందించి ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగాలు కల్పిస్తామని, బాగా పనిచేసిన వారికి ఉ ద్యోగాన్ని పర్మినెంట్ చేస్తామని తెలిపారు. తెలంగాణలో ఆదివాసీలకు భూమి మీద సర్వహక్కులు కల్పిస్తామన్నారు. మంత్రి సీతక్క సూచన మేరకు ఉపాధిహామీ చట్టంలో భాగంగా ప్రస్తుతం సగటు కూలి రూ.250వరకు వస్తుందని, తాము అధికారంలోకి రాగానే రూ.400 చేస్తామని చెప్పారు. మహిళల ఆదాయం రెట్టింపు చేస్తామన్నారు. ఆదిలాబాద్ నాగర్‌కర్నూల్ నియోజకవర్గాల్లో అభ్యర్థులను గెలిపించి పార్లమెంటుకు పంపించాలని పిలుపునిచ్చారు.

## మెజారిటీ స్థానాలు బిజెపికే

సమస్యలు ఉండేవని వాటిని పరిష్కరించుకుంటూ కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళ్లిందని అన్నారు. తెలంగాణలో రూ.1.02 లక్షల కోట్లతో రహదారులు నిర్మించిన విషయాన్ని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. అంతర్జాతీయ స్థాయిలో దేశంలో రహదారులు నిర్మిస్తున్నామని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో మత కలహాలు, ఉగ్రవాద కార్యకలాపాలు లేవని అన్నారు. ప్రపంచం ముందు పాకిస్థాన్‌ను దోషిగా నిలబెట్టామని, ప్రస్తుతం పాకిస్థాన్ తినడానికి తిండి లేని పరిస్థితిలో ఉందని చెప్పారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మాదిరే సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ రూపు దిద్దుకుంటోందని, రైల్వే శాఖకు నిధుల కొరత లేకుండా చేశామని అన్నారు. రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రూ.9 లక్షల కోట్లకు పైగా నిధులను తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా 83 కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్ అందిస్తున్నామని గుర్తు చేశారు. 13 కోట్ల ఇళ్లల్లో టాయిలెట్లు నిర్మించామని వివరించారు.

# కాంగ్రెస్‌పార్టీకు ఓవైసీ మజిలీస్ భయం

(మొదటి పేజీ తరువాయి)..

సుభిక్షంగా ఉండాలంటే మోడీని మూడోసారి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. దీనికోసం ప్రతి పౌరుడు కమలం గుర్తు బటన్ నొక్కితే మోడీ ప్రధానమంత్రి అవుతాడని ఆయన అన్నారు. ఆర్థిక వ్యవస్థలో కింది స్థాయిలో ఉన్న భారతదేశన్ని అభివృద్ధి చేసిన మోడీ ప్రస్తుతం 5వ స్థానంలో కి తీసుకొచ్చిన ఘనత మోడీకే దక్కుతుందన్నారు. మూడోసారి మోడీ ప్రధానమంత్రి అయితే భారతదేశాన్ని అభివృద్ధి రంగంలో 3వ స్థానంలో నిలబడం ఖాయం అన్నారు. ఇదిలా ఉండగా అయోధ్య రామ మందిరం నిర్మాణం విషయంలో ఏడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పాలనలో ఏమాత్రం శ్రద్ధ చూప లేదన్నారు. కానీ భారత ప్రధానిగా నరేంద్ర మోడీ 5 సంవత్సరాల్లోనే కేసు గెలిచి అయోధ్య రామ మందిరానికి ప్రాణ ప్రతిష్ట చేశారని చెప్పారు. అయితే కాంగ్రెస్ పార్టీకి ఓవైసీ మజిలీస్ పార్టీల భయం ఉందని, ఆహ్వానించినప్పటికీ ప్రాణ ప్రతిష్ట మహెూత్సవానికి రాలేకపోయారన్నారు. అంటే దీనికి అర్థం కాంగ్రెస్ పార్టీకి మజిలీస్ పార్టీ ఓట్ బ్యాంక్ అని ఆయన ఎత్తిపట్టారు. అంతేకాకుండా ఈ పది సంవత్సరాల మోడీ పాలనలో ఆటంక వాదాన్ని పూర్తిగా అంతం చేశాడని తెలిపారు. సర్జికల్ స్ట్రైక్ లో నక్సలిజాన్ని సమాప్తం చేశారన్నారు. ఈ విషయంలో పాకిస్తానీయుల ఇళ్లలోకి చొరబడి దేశ ప్రజల స్వేచ్ఛ కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. ఇక నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని అయితే దేశం నుంచే నక్సలిజాన్ని తరిమి కొడతారని సూచించారు. అదేవిధంగా భారతదేశంలోని కాశ్మీర్ మనదా కాదా అని ప్రజలను ప్రశ్నించారు. దేశానికి తలమానికంగా ఉన్న కాశ్మీరును విడదీసుకునే దౌర్భాగ్య పరిస్థితిని చూస్తున్నామన్నారు. ఈ విషయంలో భారతదేశంలోని చంటి పిల్లలకు సైతం కాశ్మీర్ మన దేశంలోని ఒక భాగమే అన్న విషయం తెలుసని చెప్పారు. ప్రధాని మోడీ త్రిబుల్ తలాక్ తొలగించి ముస్లిం మహిళలకు ఎంత మేలు చేశారన్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు వద్దంటున్నరన్నారు. ఇక నిజామాబాద్ జిల్లా విషయానికొస్తే దశాబ్దాల చరిత్ర ఉన్న పసుపు పంట విషయంలో ఎంపీగా ధర్మపురి అరవింద్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పలుమార్లు వెంటపడి పసుపు బోర్డు తెప్పించారన్నారు. రెండవసారి ఎంపిగా అరవింద్ ను గెలిపిస్తే ఆ పసుపు బోర్డు నిజామాబాద్ జిల్లాలోనే మంజూరు అయ్యే అవకాశాలు ఉంటాయన్నారు. అంతేకాకుండా బీడీ వర్కర్ల కోసం ఆసుపత్రిని స్థాపిస్తామన్నారు. అదేవిధంగా ఓవైసీ ఎన్ని కుట్రలు పన్నినా బిజెపి పాలనలో పీఎఫ్ఐ సంస్థలు కొనసాగవని హెచ్చరించారు. ఇకపోతే కేంద్రంలో జీఎస్టీ మాదిరిగా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఆర్ ఆర్ టాక్స్ విధిస్తున్నారన్నారు. దీనికి అర్థం రేవంత్, రాహుల్ టాక్స్ అని చెప్పారు. ఈ మొత్తాన్ని ఢిల్లీ ఖాతాలో జమ చేస్తున్నారని తెలిపారు. భారతీయ జనతా పార్టీ పాలనలో కేంద్రంలో నరేంద్ర మోడీ, నిజామాబాద్ లో ధర్మపురి అరవింద్ పావలా అవినీతి లేకుండా పరిపాలిస్తున్నారని తెలిపారు. అందుకనే



మరోసారి మోడీ ప్రధానమంత్రి కావాలంటే కమలం గుర్తు బటన్ పై బలంగా నొక్కాలని, దీంతో ఇటలీలో లైట్ వెలగాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంతా ఏబీసీ తీరులో వ్యవహరిస్తుందన్నారు. ఏ అంటే అసాద్.. బి అంటే బి ఆర్ ఎస్... సి అంటే కాంగ్రెస్ అని వివరించారు. ఇదంతా ముస్లింల కోసమే జపిస్తున్న తీరు అని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో రామనామం అసలే ఉండదన్నారు. ఈ పదేళ్ల నుంచి 370 యాక్ట్ ను తొలగించే పని మోడీ చేశారు తప్ప రిజర్వేషన్లు తొలగించలేదని స్పష్టం చేశారు. కానీ ఈ పదేళ్ల కాలంలో భారత రాష్ట్ర సమితి నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో లిక్కర్ స్కామ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రజల సొమ్మును కాజేసారన్నారు. దీంతో యావత్ తెలంగాణ రాష్ట్రాన్ని నిండా ముంచుతున్నారని విమర్శించారు. కేంద్రంలో మోడీ నాయకత్వంలో 80 కోట్ల జనాభా కోసం ఎన్నో పథకాలు తెచ్చారని ఈ పథకాలన్నిటిలో ప్రధానంగా నిజామాబాద్ ఎంపీ గా వ్యవహరించిన అరవింద్ పేరు ఉంటుందని గుర్తు చేశారు. అందుకే ప్రధానిగా మూడవసారి మోడీని గెలిపించాలంటే నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం లో ఎంపీగా అరవింద్ ధర్మపురిను రెండవసారి గెలిపించేందుకు కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్, బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కుమార్ కులచారి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పల్లె గంగారెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాశ్ రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, పోతన్కర్ లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ స్రవంతి రెడ్డి, నాయకులు బంటు రాము తదితరులు పాల్గొన్నారు.అవకాశం వచ్చినప్పుడే ఉపయోగించుకొని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి చల్లా వంశీచంద్‌రెడ్డిని, నాగర్‌కర్నూల్ అభ్యర్థిగా మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066